విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 21 నవంబరు 2025 8 పేజీలు

29 నుండి సీపీఐ శత వార్షికోత్సవాల వర్క్‌షాపు

దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 29, 30వ తేదీలలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గ్రామ, మండల, డివిజన్,పట్టణ, నగర, నియోజకవర్గ శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు, హోల్ టైమర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యుల వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. గురువారం నగరంలోని దాసరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 29వ తేదీ ఉదయం 10 గంటలకు దాసరిభవన్‌లో జరిగే వర్కషాపును పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం శతవసంతాల కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్థానం అనే అంశంపై సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఈడ్పుగంటి నాగేశ్వరరావు పార్టీ శ్రేణులు ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. రైతాంగ సమస్యలు పాలక విధానాలు అనే అంశం పైన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు వడ్డే శోభనాద్రిశ్వరరావు మాట్లాడతారని తెలిపారు. అలాగే రెండవ రోజు 30వ తేదీన జనగణన కులగనన రిజర్వేషన్లు అనే అంశంపై సీపీఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఉద్యమ భవిష్య కార్యచరణ పై పార్టీ నాయకులు మాట్లాడతారని తెలిపారు ఈ వర్క్ షాప్ లో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దోనేపూడిశంకర్ -మిగతా 2 లో ...

26న రైతు, కార్మిక, కూలీల నిరసన

కళాక్షేత్రం నుంచి లెనిన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ: దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, చేతివృత్తుల సంఘాలు, ప్రజాసంఘాలు ఈ నెల 26న నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చాయి. రైతు ఉద్యమం సాగి 5 సంవత్సరాలు పూర్తి, రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సదాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టాయి. దేశంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని, అనంతరం జిల్లా కలెక్టర్లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు విజయవాడ దాసరి భవన్లో ఎన్టీఆర్ జిల్లా రైతు, కార్మిక, ప్రజా సంఘాల సంయుక్త సమావేశం ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలీ సాంబశివరావు గురువారం జరిగింది. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్నీడి యల్లమందరావు మాట్లాడుతూ ఈ నిరసన ప్రదర్శన నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి ఏలూరు రోడ్డు మీదగా లెనిన్ సెంటర్ కు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం లెనిన్ సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయిలోని అన్ని -మిగతా 2 లో ...

రైతు నుంచి ప్రతి ధాన్యపు గింజను చేస్తాం

పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర-తాడేపల్లి : రైతుల వద్ద నుంచి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు, చిర్రావూరు గ్రామాలలో కూటమి నాయకులతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులను -మిగతా 2 లో ...

ప్లాస్టిక్ నిషేధం

రైతు బజారులను తనిఖీ చేసిన కలెక్టర్ జి లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ : రైతుబజారుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ హెచ్చరించారు. రైతు బజార్ల నిర్వహణ పరిశీలనలో భాగంగా గురువారం కలెక్టర్ పటమట హైస్కూల్ రోడ్డులో గల రైతు బజార్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూరగాయల విక్రయ స్టాళ్లను ధరల పట్టికలను అమ్మకాలు నిర్వహిస్తున్న రైతుల గుర్తింపు కార్డులను కలెక్టర్ నిశితంగా పరిశీలించి వినియోగదారులతో మాట్లాడి రైతు బజారు నిర్వహణపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను -మిగతా 2 లో ...

కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు హేయం

షేక్ హుస్సేన్

విశాలాంధ్ర-మాచర్ల : ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లో నడుస్తుందని దానికి కార్మికులే కారణమంటూ సీఎం చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలపై సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు బండ్ల మహేష్, ఎంసిపిఐ నాయకులు అబ్రహం లింకన్ గురువారం -మిగతా 2 లో ...

ప్రగతి పథంలో ఆకాంక్షిత బ్లాకులు

నీతి ఆయోగ్ నుంచి రెండు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలోని ఆకాంక్షిత బ్లాకులైన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాలు వివిధ సూచికల్లో ప్రగతి పథంలో పయనిస్తున్నాయని.. తాజాగా వ్యవసాయ, అనుబంధ రంగాలతో పాటు ఆరోగ్యం, పోషణ విభాగాల్లో మెరుగైన ఫలితాలు సాధించినందుకు నీతి ఆయోగ్ ప్రశంసా పత్రాలు లభించాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు మార్గనిర్దేశంతో ఈ రెండు బ్లాకుల్లో 40 సూచికలకు సంబంధించి మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు.

మరుగుదొడ్ల ఆవశ్యకత తెలపాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మరుగుదొడ్ల అవశ్యక తను ప్రతీ ఒక్కరికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా జిల్లా పారిశుధ్య కమిటీ రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఎక్కడా బహిరంగ మలవిసర్జన జరగరాదని చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ నవంబర్ 21 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు మరుగుదొడ్ల మరమ్మతులు, ఇతర నిర్వహణ కార్యక్రమాలు చేపట్టుటకు, డిసెంబర్ 6 నుండి 9వ తేదీ వరకు మరుగుదొడ్ల సుందరీకరణ అవశ్యకత సర్వే చేపట్టడం, డిసెంబర్ 10వ తేదీన కార్యక్రమం ముగింపు మరుగుదొడ్ల చక్కటి నిర్వహణ, సుందరీకరణకు అవార్డుల బహుకరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

29 నుంచి సీపీఐ శత వార్షికోత్సవాల వర్క్‌షాపు

పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జి కోటేశ్వరరావు, లంకా దుర్గారావు, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, లంక గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

26న రైతు, కార్మిక, కూలీల నిరసన

ప్రజా సంఘాలు జన సమీకరణ చేసి పాల్గొనాలని కోరారు. లేబర్ కోడ్ల రద్దు, 10 గంటల పని గంటల పెంపు, అన్ని రకాల పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ పథకం అమలు, ధరల నియంత్రణ, నిరుద్యోగం, తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నిరసన ప్రదర్శన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎల్లా రైతు సంఘం నాయకులు పి ఆంజనేయులు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం ఉన్న జిల్లా నాయకులు కళ్యాణ్ రావు, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. రామకృష్ణ, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మరీదు ప్రసాద్ బాబు, ఏఐసిటియు జిల్లా నాయకుల లక్ష్మీనారాయణ, కిసాన్ సంఘటన్ జిల్లా నాయకులు కొప్పుల విజయబాబు, ఏఐటియుసి నగర అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం

నిర్దేశ రేట్ల ప్రకారం అందించాలన్నారు. కూరగాయల రేట్లకు సంబంధించిన బోర్డులు వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మకం దారులు వినియోగదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి రైతుబజార్ల ప్రతిష్టను పెంచాలన్నారు. విస్తృత తనిఖీలు చేసి ప్లాస్టిక్ సంచుల విక్రయం, వాడకదారులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. రాజబాబు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి ఎం. రమేష్బాబు, నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ కె. సంజయ్, జోనల్ కమీషనర్ షమ్మి, హెల్త్ ఆఫీసర్ డా. గోపాలా నాయక్, సిఐ సత్య కుమారి, ఎసిపి మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు హేయం

పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాల ఫలితంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నట్టు తెలిపారు. ఆంధ్రుల హక్కుగా ఉన్న కర్మాగారాన్ని కార్పొరేట్లకు కట్ట పెట్టేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నాయన్నారు. కర్మాగారాన్ని సాధించుకునేందుకు ఆనాడు సిపిఐ, సిపిఎం ఎమ్మెల్యేలు 66 మంది 7గురు ఎంపీలు రాజీనామా చేసిన సంగతిని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి సముద్ర తీరాన ఉన్న వేల కోట్ల విలువైన 20వేల ఎకరాల భూమిని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమైనట్లు తెలిపారు. అనంతరం తహసిల్దార్ బి కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులతో చేపట్టిన నిరసన ర్యాలి సిపిఐ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. కార్యక్రమంలో సిపిఐ టౌన్, రెంటచింతల, దుర్గి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కేతావత్ రంగనాయకులు, కాలా శివయ్య, కొనపర్తి బ్రహ్మచారి, వీర బ్రహ్మచారి, మాచర్ల చిన్నయోసోబు, కందుకూరి కిరణ్, వెనగంటి రాము, వెంకట్రావు, దిబ్బయ్య, చిట్టిప్రోలు అమరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ విజయవాడ

E.A.NO. 114/2025 IN E.P.NO. 73/2024

IN A. C. P.NO. 194 /2019

Between :

మల్లంపాటి మధు & another

పిటిషనర్లు /Jdr no.s 3 & 4

And

M/s. మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, Rep. by its ఫోర్మెన్-కం-సీనియర్ మేనేజర్ Sir బి. శ్రీనివాస రావు & nine others

... రెస్పాండెంట్స్

1) కనిగళ్ళ విజ్ఞాన్, S/o. **శంకర ఆనంద రావు,** హిందువు, వయస్సు 34 సంవత్సరములు, D.NO. 33-16-33, రామనాథం వీధి, కస్తూరిబాయి పేట, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520 010. **(R9)**

2) కనిగళ్ళ సాయి లక్ష్మి, W/o. **శంకర ఆనంద రావు,** హిందువు, వయస్సు 58 సంవత్సరములు, D.NO. 33-16-33, రామనాథం వీధి, కస్తూరిబాయి పేట, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520 010. **(R10)**

పై నెంబర్ దావా పిటిషన్లో పలుమార్లు సమన్లు పంపినప్పటికీన్నీ మీరు పై కోర్ట్ వారి ఎదుట హాజరు కానందున మీరు **ది. 28-11-2025 తేదీ ఉదయం 10-30 ని.లకు పై కోర్ట్ వారి ఎదురు హాజరు కావలెను లేని యెడల మీ పరోక్షములో తగిన ఉత్తర్వులు జారీ చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.**

(శ్రీ కోర్ట్‌వారి అనుమతితో)

శ్రీ మధిర శ్యామలరావు,
శ్రీమతి నూకతోటి ప్రమీల,
శ్రీ బి. అనిల్ కుమార్
పిటిషనర్ తరపు న్యాయవాదులు

విజయవాడ, ది. 21-11-2025

రైతు నుంచి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులు పడ్డ ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగు వేల రైతు సహాయ కేంద్రాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండీ తులసి, తాడేపల్లి తహశీల్దార్ డి.సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన ప్రాతూరు గ్రామ అధ్యక్షులు సంకురు విజయసాగర్, చిర్రావూరు గ్రామ జనసేన అధ్యక్షులు అంకం ఖాళీ కృష్ణ, పోకల బాపయ్య, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, అంబటి తిరుపతిరావు, కొటేష బాబు, లాల్ చందు, కాసరగడ్డ శ్రీనివాసరావు, అరవపల్లి శ్రీనివాస్, రైతు భరోసా కేంద్రం అధికారులు, జనసేన పార్టీ ప్రాతూరు, చిర్రావూరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర, కూచిపూడి : కృష్ణాజిల్లా మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో ధాన్యం కొనుగోలు విషయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ తీసుకున్న చొరవతో అరగంటలో జిల్లా యంత్రాంగం రైతుకు కొనుగోలు చేపడుతున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఆయన మాట్లాడిన స్వల్పవ్యవధిలోనే ధాన్యం కొనుగోలు మీ వద్దకు వస్తున్నామని, మీ ధాన్యం మేం కొంటాం అంటూ జిల్లా స్థాయి అధికారులు చెప్పారు. అనంతరం ఆ రైతు సేవా కేంద్రం కుపంపుతానని దానిని కొనుగోలు చేయాలని అడగ్గా దానిలో గోనెసంచులు లేవని, లారీలు కూడా రావటం లేదని సమయం పడుతుందని వ్యవసాయ సహాయక ఉద్యోగి పేర్కొనడంతో గ్రామంలో ఒక వ్యక్తి ద్వారా మంత్రి బృందానికి సమాచారం చేరింది. అలాగే మంత్రి నాదెండ్లకి సైతం వాట్సాప్ సమాచారం వెళ్ళింది. దీనితో ఆ రైతు వివరాలు సేకరించిన నాదెండ్ల చంటిబాబుకి స్వయంగా ఫోన్ చేసి సమస్య తెలుసుకుని మీకు నేనున్నానని భరోసా కల్పించారు. ఆయన మాట్లాడిన అరగంటలో జిల్లా యంత్రాంగం ఫోన్ చేసి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తహశీల్దార్ హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకొని రైతు చంటిబాబు వద్దకు వెళ్ళి కోసిన పంటకు కావాల్సిన గోనె సంచుల వివరాలు సేకరించి ధాన్యాన్ని సేకరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. రైతుచంటిబాబు మాట్లాడుతూ మంత్రి నాదెండ్ల మనోహర్ తీసుకున్న నిర్ణయంతో తన సమస్య గంటలో పరిష్కారం అయిందని ఆయనకు ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేనని పేర్కొంటూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామీణ వ్యవస్థకు 'సహకారం' జీవధార

కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురామ్

విశాలాంధ్ర-విజయవాడ: సహకార రంగం దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. కార్పొరేట్ సంస్థలకు దీటుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ఉద్ఘాటించారు. గురువారం శ్యామనగర్‌లోని 'సహకారభూమి జర్నల్ సహకార సంఘం లిమిటెడ్' కార్యాలయంలో సహకార జెండాను నెట్టెం ఆవిష్కరించారు. సంఘం కార్యదర్శి వీరమాచినేని రత్నప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ నిజానికి సహకార వ్యవస్థ ఏర్పడిందే గ్రామీణ అభ్యున్నతి కోసం. భారతదేశం ప్రాథమికంగా వ్యవసాయ దేశం, ఇక్కడ దాదాపు 5 లక్షల గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసిసి బ్యాంక్ జనరల్ మేనేజర్ రంగబాబు, పీపుల్స్ సొసైటీ చైర్మన్ ఎల్లారావు, సహకారభూమి గౌరవ సంపాదకులు దాసరి కేశవులు, బ్యూరో చీఫ్ కానూరికృష్ణ, సీనియర్ జర్నలిస్టులు రంగారెడ్డి, ప్రసాదరెడ్డి, రామారావు, జి.పి. వెంకటేశ్వర్లు, మాదవి, పద్మ, డైరెక్టర్లు చావా రవి, స్వాతి పాల్గొన్నారు.

యంబి స్టేడియంలో కంకర తొలగింపు

-ఎమ్మెల్యేకు దన్యవాదాలు తెలిపిన కేవీ భాస్కరరావు

విశాలాంధ్ర-విజయవాడ: ముఖ్యమంత్రి కార్యక్రమం కొరకు ఏర్పాటు చేసిన కంకరు కారణంగా వాకర్స్, క్రీడాకారులు పలు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమస్యను సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ భాస్కరరావు బృందం స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు దృష్టి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో గురువారం కేవీ భాస్కరరావు ఆధ్వర్యంలో మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరుగుతున్న కంకర తొలగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేడియంలో వాకర్స్, క్రీడాకారులు కంకరు వలన పలు గాయాలు పాలవుతున్నారని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించి అధికారులను ఆదేశించడంతో పనులు చాలా చురుకుగా సాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ బృందం ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు. రాబోయే రోజుల్లో స్టేడియంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎం. గురునాథం, ఎస్. కె. రహీం, టి. బ్రహ్మజీ, సి. హెచ్. గురవయ్య పాల్గొన్నారు.

పటమట హైస్కూల్ రోడ్‌లో ఆక్రమణల తొలగింపు

వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్థానిక పటమట హైస్కూల్ రోడ్‌లో ఆక్రమణలను ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో గురువారం తొలగించినట్లు నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటమట హైస్కూల్‌రోడ్ 80 అడుగుల రోడ్డుకాగా ఇరువైపులా 20 అడుగుల వరకు ఆక్రమణలు ఉన్నాయని, వాటిని అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు తమ సిబ్బందితో తొలగించి 80 అడుగుల రోడ్డు పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ ఆక్రమణల్లో దాదాపు అనధికార పార్కింగ్, పది ఇతర ఆక్రమణలు తొలగించినట్లు వివరించారు. నగర పరిధిలో అనధికారకంగా నిర్మాణాలు చేపట్టిన, ఆక్రమించినా పట్టణ ప్రణాళిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు తొలగిస్తారని ఆక్రమణదారులు, అనధికారిక భవన నిర్మాణదారులు గమనించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, బిల్డింగ్ ఇనస్పెక్టర్ కమల్, సిబ్బంది పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH

GUDIVADA MUNICIPALITY

'e' Procurement Notice

ROC. No.2400/2025/E1, **Dt: 20-11-2025**

Name of the Works : Supply of 4000 litres capacity water tankers on hire basis, Operation and maintenance of water supply distribution, Sanitation at TIDCO, Relaying of damaged BT Road due to heavy rains from Post office road to Pamarthi subbarao street in club road ward No.33, Relaying of damaged gravel cross roads due to heavy rains in Police colony ward No.36, Relaying of damaged gravel roads due to heavy rains in ELSR East side road, ELSR West side road and east side 3rd cross road in Teachers colony 2nd ward, "Raising of low level points of existing CC roads near Kanaka Durga temple in Chenchu colony in Ward No. 19, Replacing of 37KW/50HP motor with pump damaged due to heavy rains at Head Water Works etc.,in Gudivada Municipality

Total No of Works :- 8 No's
Total Estimate Amount Value :- **Rs. 80.30 Lakhs/-**
Bid Document Download start Date : **21-11-2025 at 5.00 PM.**
Last Date / Time of Receipt of Tender : **29-11-2025 at 3.00 PM**

Name of the Address :
Municipal Commissioner, Gudivada Municipality.
PIN CODE No. 521 301
Phone No : 9849905821, Mobile No : 9849907219
Further Details can be seen @ 'e' Procurement Market Place.
www.apeprocurement.gov.in

Commissioner
Guduvada Municipality

గృహ నిర్మాణాలు వేగవంతం : కలెక్టర్ లక్ష్మీశా

విశాలాంధ్ర -విజయవాడ: గృహ నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని ఏపీఎస్ రెడ్డి కాన్ఫరెన్స్ హాల్ లో గృహాల నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు నిర్మించుకోవడం ఒక కల అని , దానిని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు. వివిధ స్థాయిలలో ఉన్న గృహాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. లబ్ధిదారు బిల్లులను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని, ఈ విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని చెప్పారు. పీఎం ఆవాస్ యోజన 2.0 సర్వే నిర్వహిస్తున్నామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల మంజూరు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి రజనీకుమారి, ఈ ఈ, డి ఈ, ఏఈలు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు

పేదవాడి ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్న క్యాంటీన్లలో నిర్వహణ పరంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల నిర్వహణ పరిశీలనలో భాగంగా గురువారం కలెక్టర్ పటమట హైస్కూల్ రోడ్డులోని అన్న క్యాంటీను సందర్శించి నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో కలెక్టర్ 5 రూపాయలు చెల్లించి క్యూ లైన్లో అల్పాహారం తీసుకున్నారు. ఉదయం అల్పాహారం కోసం వచ్చిన వారితో కలిసి అల్పాహారం స్వీకరిస్తూ క్యాంటీన్లో అందించే ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది? రుచి సుచి లు ఎలా ఉన్నాయని అని అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల పట్టిక, టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియాతో పాటు సరఫరా చేస్తున్న తాగునీటిని పరిశీలించారు. అనంతరం అన్న క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిన సకల్పాన్ని దృష్టిలో పెట్టుకోవాలని క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అపరిశుభ్రత అనేది మచ్చుకైనా కనిపించకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో నగర పాలక సంస్థ సిటి ప్లానర్ కె. సంజయ్, జోనల్ కమీషనర్ షమ్మి, హెల్త్ ఆఫీసర్ డా. గోపాల్ నాయక్, సిఇ సత్య కుమారి, ఏసిపి మోహన్ బాబు తదితరులు ఉన్నారు.

కృష్ణా జిల్లాలో పదోన్నతులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్లో ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో బుధవారం మండలాలకు చెందిన 8 మంది బిల్ కలెక్టర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులను కలెక్టర్ డీకే.బాలాజీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి జే. అరుణ, జిల్లా పంచాయితీ కార్యాలయ పరిపాలన అధికారి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో మహిళ మృతి

విశాలాంధ్ర-ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం చైతన్యనగర్ తండా గ్రామానికి చెందిన బాణవతు కోటమ్మ (70) కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తమ తల్లికి కిడ్నీ వ్యాధి సోకినప్పటినుండి లక్షలాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ తమకు దక్కలేదని కుమార్తెలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ రెండు నెలలు సమయంలోనే కిడ్నీ వ్యాధి మరణాలు పెరగటంతో గిరిజన తండాల్లో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు.

యార్లగడ్డ మాజీ సర్పంచ్ పోలిశెట్టి మృతి

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం యార్లగడ్డ మాజీ సర్పంచ్ పోలిశెట్టి సం పూర్ణ(72) అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. సంపూర్ణ 1995 నుంచి 2001 వరకు సర్పం చ్గా పనిచేశారు. సర్పంచ్గా పనిచేసిన కాలంలో ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్నారు. సం పూర్ణకు భార్య సాంబశివరావు, ముగ్గురు సంతానం ఉన్నారు. గురువారం ఆమె మృతదేహానికి పలువురు సందర్శించి నివాళులు అర్పించారు

మీసేవ రవి అదృశ్యం

విశాలాంధ్ర ఉయ్యూరు : పట్టణంలో మీసేవ రవిగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు కుంచవరపు రవికుమార్ (52) బుధవారం అర్ధరాత్రి ఇంటి నుంచి అదృశ్యం అయ్యాడు. ఇటీవల ఇటీవల తలకు గాయమవుటుండో చికిత్స తీసుకున్న ఆయన బుధవారం అర్ధరాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ మేరకు పట్టణ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పట్టణంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న పోలీసులు బుల్లెట్ కాలవలో గాలింపు చర్యలు కూడా చేపట్టారు. మీసేవ రవిగా ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు సాధారణ పౌరులకు సుపరిచితుడైన ఆయన అదృశ్యం స్థానికంగా సంచలమైంది.

దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి, మాస్టర్ ప్లాన్‌పై ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్ష

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం మాస్టర్ ప్లాన్, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , బొర్రా రాధాకృష్ణ (గాంధీ) , ఈవో శ్రీ వి.కె. శీనా నాయక్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, ఇతర ఇంజనీరింగ్, పోలీస్ అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై సమగ్రంగా చర్చించారు. దేవస్థానం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి పనుల పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలపై ప్రధానంగా చర్చించారు. ఇంజనీర్ కె.వి.ఎస్.ఆర్. కోటేశ్వర రావు, ఇంజనీర్ రాంబాబు ఇతర డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మాస్టర్ ప్లాన్ వివరాలను ప్రజాప్రతినిధులకు వివరించారు. పశ్చిమ ఏసీపీ దుర్గా రావు, సీఐ గురు ప్రసాద్ కూడా ఈ చర్చల్లో పాల్గొని భద్రతాపరమైన అంశాలపై సూచనలు అందించారు. క్షేత్రస్థాయి పరిశీలన సమీక్ష అనంతరం, ఎంపీ, ఎమ్మెల్యే ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. మహామండపం కనకదుర్గ నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న చేపట్టబోయే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త ఎస్. సరిత, స్పెషల్ ఆహ్వానితులు వెలగపూడి శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కారు దహనం చేసిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వైసీపీ నేత పోన్నూరు గౌతంరెడ్డి ఇంటి కింద కారు దహనం కేసులో నిందితు డిని సత్యనారాయణపురం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేసు సంబంధించిన వివరాలను సీఐ లక్ష్మీనారాయణ వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన హరికోటి లెనిన్‌బాబు(52) పెయింటింగ్ పనులు చేస్తుంటాడు. 2005 సంవత్సరంకు ముందు విజయవాడ పెజ్జోనిపేటలో ఉండేవాడు. ఇతను వంగవీటి రాధ, రంగాలకు వీరాభిమాని. 2017 సంవత్సరంలో వైసీపీ నేత గౌతంరెడ్డి ఓ టీవీ చర్చవేదికలో రంగా, రాధాను విమర్శించారు. అది యూట్యూబ్‌లో చూసిన లెనిన్‌బాబు అక్టోబర్ 12వతేదీన హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చి గౌతంరెడ్డి ఇంటి చూట్టు పరిసరాలు పరిశీలించారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో పెట్రోల్ బంక్‌కు వెళ్లి పెట్రోల్ తీసుకువచ్చి కారు దహనం చేశాడు. నిందితుడు పై సత్యనారాయణపురం, కృష్ణలంక, మాచవరం, సూర్యారావుపేట, పీఎం పాలెం తదితర స్టేషన్‌లో మొత్తం 15 కేసులు ఉన్నాయి. క్రైమ్ సస్పెక్ట్ షీట్ కూడా ఉంది. సత్యనారాయణపురం మట్టిరోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈసమావేశంలో ఎస్సై సౌజన్య పాల్గొన్నారు.

మరిచిపోయిన బ్యాగ్‌ను బాధితుడికి అందజేత

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఒక ప్రయాణికుడు రైల్వేస్టేషన్‌లో మరిచిపోయిన విలువైన బ్యాగ్‌ను తిరిగి అప్పగించినట్లు జి.ఆర్.పి. సిఐ జెవి.రమణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం మధ్యాహ్నం సమయంలో పశ్చిమ గోదావరి జిల్లా కి చెందిన విత్తనాల రవి ప్రసాద్(42) అయప్ప శబరిమల వెళ్ళటానికి భీమవరం నుండి విజయవాడ రైల్వే స్టేషన్‌కు వచ్చారు.ట్రైన్ రద్దీగా ఉండి గాలి ఆడకపోవటంతో లగేజీతో రలు దిగిపోయ్యాడు. కొంత సమయానికి రైలు కదులుతు ఉండటంతో కంగారులో బ్యాగ్‌ను వదిలి వేసి తను మాత్రమే రలులో వెళ్ళిపోయ్యాడు. కొంత దూరం వెళ్ళిన తరువాత తన బ్యాగ్ మరిచిపోయిన విషయం గుర్తుకు వచ్చి వెంటనే జి.ఆర్.పి. సిఐ రమణ సమాచారం అందించి అందులో 20 గ్రాముల లాకెట్‌తో ఉన్న బంగారు చైన్, బట్టలు ఉన్నాయి అని చెప్పగా, వెంటనే సిఐ తన సిబ్బందిని అక్కడకు పంపగా బ్యాగ్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అందులో బాధితుడు చెప్పిన విధంగానే ఉండటంతో సమాచారం అందించగా గురువారం బాధితుడి బావ నాగేశ్వరరావు రైల్వే పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బ్యాగున్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు సిఐ రమణకు సిబ్బంది కి ధన్యవాదములు తెలియజేశారు.

నేడు అవనిగడ్డ నియోజకవర్గంలో ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-చల్లపల్లి : అవనిగడ్డ 132 కెవి సబ్‌స్టేషన్లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచీ 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్శాఖ ఉయ్యూరు ఈఈ బి. సుధాకర్బాబు, అవనిగడ్డ ఇన్ఛార్జి డీఈ పులి శివనాగేశ్వరరావులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మత్తులు నిర్వహించాల్సి ఉన్నందున విద్యుత్ సరఫరాలో కలిగే అంతరాయాన్ని గ్రహించాలనీ, విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

బాలల హక్కులను పరిరక్షిద్దాం : డీసీపీ సరిత

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : బాలల హక్కులను పరిరక్షిద్దాం తద్వారా బాలల స్నేహపూర్వక సమాజాన్ని నిర్మిద్దామని, ఏ దేశంలో అయితే బాలలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారో ఆ దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డిసిపి కేజీవి.సరిత (ఐపీఎస్)అన్నారు.బి.ఆర్.టి.ఎస్. రోడ్డులోఉన్న (ఎస్.టి.వి.ఆర్ శ్రీ తాడిపనేని. వెంకటేశ్వరరావు నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, జువేనల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు,స్వచ్ఛంద సేవా సంస్థల కలయికతో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా జరిగిన బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి సరిత.ఐపీఎస్ మాట్లాడుతూ బాలల హక్కుల పట్ల బాలల సమస్యల పట్ల అందరూ అవగాహన చైతన్యంతో ఉండాలని, బాలలందరూ విద్య ద్వారానే ఉన్నత స్థితికి చేరాలని, బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన అంశాలపై బాలలకు అవగాహన కలిగించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, డైరెక్టర్,ప్రాఫిట్ షూ కంపెని మేనేజింగ్ డైరెక్టర్ బి.ఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ బాలల హక్కులు కూడా మానవహక్కు లేనని బాలలకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించడం పెద్దల బాధ్యత అన్నారు. ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కోఆర్డినేటర్ అరవ రమేష్ మాట్లాడుతూ బాల్యం అమూల్యం అని, బాల్యం ఆనందంగా సాగాలని, ఎదగాలని తపించే వాతావరణాన్ని కల్పించాలని.ప్రభుత్వాలతో సహ ప్రతి ఒక్కరూ బాలల సంక్షేమానికి పెద్దపీట వేయాలని లక్ష్యంతో నవంబర్ 20 ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు,రాష్ట్ర కోశాధికారి ఆర్ పిచ్చయ్య, బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ కోటి. ప్రకాష్ కుమార్,పెండెం విజయ్ కుమార్,షీబారత్న మణి, జొన్నలగడ్డ ప్రసాద్, పాఠశాల ఇన్ఛార్జి హెడ్మాస్టర్ పి.శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, డోర్ నెం.76-1-3/450, హౌస్ నెం.450, భవానిపురం కాపురస్తులు శ్రీ యెందూరి సుబ్బారావు, తండ్రి: వై.జి.కె. ప్రసాద్ గారికి సంబందించిన సేల్‌డీడ్ నెం.5897/2007 బ్యాంక్ నందు మైగ్రేషన్ జరుగుచుండగా పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవ్వరికైన దొరికిన యెడల ఈ క్రింది వారికి తెలియజేయ ప్రార్థన.

ఆథరైజ్డ్ ఆఫీసర్
భారతీయ స్టేట్ బ్యాంక్, హెచ్‌ఎల్‌సి-2,
యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వరనగర్,
విజయవాడ-520008

ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్సు పోయినవి

ఎన్.టి.ఆర్.జిల్లా గులాబీతోట, డోర్ నెం. 24-29-11, జంగా అప్పారావు స్ట్రీట్, మున్సిపల్ పార్కు వద్ద, దుర్గాపురం, విజయవాడ కాపురస్తులు రౌతు తులసి, భర్త సర్వేశ్వరరావు గారికి సంబంధించిన ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్స్ నెం. 7996/2014, ది. 9-3-2025నాడు మాచవరం నుండి గుణదల ఇల్లు మారుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్సుకుగాని ఈక్రింది సెల్ నెంబరు : 9550890996కు గాని తెలుపగలరు.

తాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర - గుడివాడ : గ్రామాల్లోని తాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను అదేశించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదికలలో నియోజకవర్గంలో వివిధ తాగ్రునీటి ప్రాజెక్టులపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో త్రాగునీటి వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందిస్తునమన్నారు. తాగునీటి వ్యవస్థలను మరింత అభివృద్ధి చేసేలా

చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ క్రమంలో గుడ్లవల్లేరు మండలంలోనీ వడ్లమన్నాడు, గుడ్లవల్లేరు, పెంజేంద్ర, గాదెపూడి, కట్టవానిచెరువు, తాడిచర్ల, లంకాదొడ్డి, పెసరమిల్లి గ్రామాల్లో కోటి యాభై లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నందివాడ మండలం ఓడ్డుల మేరక గ్రామంలో 10 లక్షల విధులతో కల్వర్టు పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో నీటి వ్యవస్థల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపామని అవి త్వరలో ఆమోదం పొందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ శ్రీనివాస్, ఏ.ఈ రూపేష్, గుడివాడ ఆర్డబ్ల్యూఎస్ ఇంచార్జ్ రాణి తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు : జేసీ

విశాలాంధ్ర-ఎ.కొండూరు : రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలాక్కియా కోరారు. గురువారం ఎ. కొండూరు క్రాస్ రోడ్డు సమీపంలోని శ్రీ వెంకట శ్రీ సాయి రైస్ మిల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇప్పటివరకు రైతుల నుండి ఎంత ధాన్యం కొనుగోలు చేశారు. అనంతరం కంభంపాడు, లక్ష్మీపురం గ్రామాల్లో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు. తిరువూరు ఆర్డీవో కె.మాధురి, తహసిల్దార్ కె.లక్ష్మీ, పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు మెనూతో పాటు నాణ్యతా ప్రమాణాలతో కూడిన భోజనాన్ని వడ్డించాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్యను ఆదేశించారు. గురువారం ఎ.కొండూరు మండలం కృష్ణారావు పాలెం అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాలను తిరువూరు ఆర్డీవో కె. మాధురి, తహసీల్దార్ కె. లక్ష్మీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని, కూరలను పరిశీలించి రుచి చూశారు. అలానే వంటశాలను, భోజనశాలను, విద్యార్థులు చదువుకునే గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని, ప్రభుత్వం కూడా గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు పెద్దపీట వేసి అధిక మొత్తంలో మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిద్దయ్య, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్య, క్యాన్సర్ పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : 7000కుపైగా స్వయం సహాయక బృందాల మహిళలకు సఖి సురక్ష ద్వారా ఉచిత వైద్య, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినట్లు నగరపాలక సంస్థ యుసిడి పీవో వెంకటనారాయణ తెలిపారు. నగరంలోని మంగో మార్కెట్ విఎంసి కల్యాణ మండపం, గవర్నర్‌ఫేటలోని ఐవి ప్యాలెస్, పటమట హైస్కూల్ రోడ్ వద్ద ఉన్న కనకమేడల రవీంద్రకుమార్ కళ్యాణ మండపంలో వీఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో గురువారం సఖి సురక్ష ఆరోగ్య శిభిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో ప్రభుత్వం స్వయం సహాయక బృందాల్లో 35 సంవత్సరాలు దాటిన మహిళల కోసం సమగ్ర హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నవంబర్ 15న ప్రారంభించి నవంబర్ 21 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిచనున్నట్లు తెలిపారు. నవంబర్ 21న జరిగే ఉచిత వైద్య శిభిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్ జివిఎస్.సుజాత, సి.డి.ఒలు శ్రీకాంత్, జగదీశ్వరి, ఉమామహేశ్వరి, సిఎల్‌ఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

4న మాదిగల విజయోత్సవ సభ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రిజర్వేషన్ వర్గీకరణపై గత ఏడాది దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుకు అభినందనలు తెలియజేస్తూ,ఆ తీర్పుకు అనుగుణంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ ఏడాది ఎ,బి,సి,డి గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి, మాదిగ, ఉపకులాలకు సామాజిక న్యాయం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని దానిలో భాగంగా డిసెంబర్ 4న విజయవాడలో జింఖానా గ్రౌండ్స్‌లో ఎద్దఎత్తున విజయోత్సవ సభ ఎద్దఎత్తున నిర్వహిస్తున్నామని ఎమ్.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ చెప్పారు. గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో విజయోత్సవ సభ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర మాదిగ మాట్లాడుతూ గడచిన 32 సంవత్సరాలుగా మాదిగలు తమ హక్కుల కోసం, మాదిగ,మాదిగ ఉపకులాలు తదితర సంఘాలు ఐక్యంగా నడిపిన పోరాటాల ఫలితంగా 2024 ఆగస్టు 1న సుప్రీం కోర్టు న్యాయ ధర్మాసనం కీలక తీర్పు ఇచ్చి, షెడ్యూల్ కులాల విభజన (ఎ,బి,సి,డి వర్గీకరణ) అమలు అవసరమని స్పష్టంగా పేర్కొందన్నారు. డిసెంబర్ 4న 'మాదిగల విజయోత్సవ సభ-చలో విజయవాడ' పేరుతో భారీ ప్రజాసభను జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేటి యేసుపాదం, నల్లూరి శేఖర్, సింగంపల్లి శ్రీను, ఎర్రంశెట్టి ప్రసాద్ రెల్లి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పనులలో రైతుల బిజీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో వ్యవసాయ పనులు ఊపందుతున్నాయి. పొలాలలో బాటలు తీసుకొని విత్తనాలు జల్లుకుంటూ వరి కోతలు కోయించుకుంటూ, కట్టివేత, కుప్పలు వేయించు కోవటంలో మిషన్‌తో కోతలు నూర్పిడీలు, ధాన్యాన్ని ఆరబెట్టుకోవడం, కాటాలు వేయించటంతో రైతులుబిజీఅయ్యారు.

ముగిసిన సమ్మేటివ్-1 పరీక్షలు

విశాలాంధ్ర, కూచిపూడి : విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీఖు నుంచిపది రోజులుగా జరుగుతున్న సమ్మేటివ్-1పరీక్షలు గురువారంతో ముగిశాయి. మొవ్వ మండలంలో ప్రభుత్వ, గుర్తింపు పొందిన పాఠశాలల్లో కొనసాగిన ఈ పరీక్షలు ఐదు వేల మందికి పైగా రాశారు. మండలంలోని తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెదముత్తేవి ఎయిడెడ్ హై స్కూల్, నిడుమోలు(ఉర్దూ) మంత్రి పాలెం ఎంపీ యూపీ పాఠశాలను, 46 ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలు, 12 ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలు కలిపి 70 పాఠశాలల్లో ఈ పరీక్షలు జరిగాయి.

సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-ఘంటసాల : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం సేవలు అభినందనీయమని నాయకుల డొక్కు గోపాలకృష్ణ అన్నారు. మల్లంపల్లిలో కూచిపూడికి చెందిన రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం వారి ఆధ్వర్యంలో డొక్కు గోపాలకృష్ణ, సహకారంతో కూచిపూడి రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ ఏ.ఆర్.కే శివ ప్రసాద్ (జనరల్ సర్జరీ విభాగం), డాక్టర్ లిల్లీపాల్ (గైనకాలజీ), డాక్టర్ శ్వేత (డెంటల్ వైద్య విభాగం), డ్రాక్టర్ పవన్ (ఆప్తమాలజీ)లు వైద్య డాక్టర్ హారిక గారు (జనరల్ మెడిసిన్) , కూచిపూడి రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ హనుమ కుమార్, హాస్పిటల్ మేనేజర్ నిమ్మగడ్డ సత్య ప్రకాష్, తాతా తిరు గణేష్. కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళ సంరక్షణ కార్యదర్శి అవగాహన

విశాలాంధ్ర-తిరువూరు: పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని మహిళా సమరక్షణ కార్యదర్శుల తో (ఎం ఎస్ కె ఎస్) గురువారం సమావేశం నిర్వహించి సెక్టార్ ఎస్సై సత్యనారాయణ తగు సూచనలు ఇచ్చారు. సంబంధిత ప్రాంతాల్లో షీటర్ల కదలికలపై నిఘా అవిహిత ఇసుక రవాణా గుర్తింపు,సమాచారం సంఘటిత జూదాల ను అరికట్టడం/సమాచారం ఇవ్వడం గ్రామాల్లో ఉన్న కెమేరాల పనితీరును తనిఖీ చేయడం, తమ తమ ప్రాంతా ల్లో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలియజేశారు.

విస్సన్నపేట ఎంపీపీ రాజీనామా

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట మండలపరిషత్తు అధ్యక్షురాలు పిల్లి మెర్సీ వనజాక్షి గురువారం తన రాజీనామా లేఖను జడ్పీ ఉన్నతాధికారులకు అందజేశారు. తన వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు గతంలోనే ఆమె తమ పార్టీ నేతలు, సభ్యుల సమక్షంలో ప్రకటించి, రాజీనామా సమర్పించారు. ఎంపీపీగా అవకాశం ఇచ్చిన వైసీపీ పార్టీలోనే కొనసాగుతానని, తనకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె ప్రకటించారు.

స్వామిత్వ సర్వేపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర, విస్సన్నపేట : స్వామిత్వ సర్వే కార్యక్రమంపై గురువారం మండలంలోని కొండపర్వలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం వల్ల కలిగే ప్రయోజనాలను తిరువూరు డివిజన్ అభివృద్ధి అధికారిణి ఎ.వి.రమణ వివరించారు. విస్సన్నపేట ఎంపీడీవో సిహెచ్. చిన్నరాట్నాలు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, పంచాయతీ సర్పంచి రమేష్‌బాబు, సహకారసంఘం అధ్యక్షుడు పామర్తి లక్ష్మీనారాయణ, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు మట్టా వేణుగోపాలరావు, గ్రామపార్టీ నాయకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కలసికట్టుగా అభివృద్ధికి పాటుబడదాం

విశాలాంధ్ర, విస్సన్నపేట : అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలసికట్టుగా అభివృద్ధికి పాటుపడాలని మండల ప్రత్యేకాధికారి చక్రాణి అన్నారు. స్థానిక మండలపరిషత్తు, రెవిన్యూ శాఖలు గురువారం సంయుక్తంగా నిర్వహించిన వనసమారాధనలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎమ్మీవోలు సుధాకర్, శంకర్రావు, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, పలుశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు దినచర్యలో భాగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నందిగామ:- ప్రగతి పదం వైపు యువత దూసుకెళ్లాలంటే గ్రంథాలయం తమ దినచర్యలను భాగంగా చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు గురువారం నందిగామ శాఖ గ్రంథాలయ 58వ గ్రంథాలయ వారోత్సవాలు శాఖ అధికారి అల్లూరి రామచంద్రుడు ఆధ్వర్యంలో ముగింపు సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సిరీస్ స్వచ్ఛంద సంస్థ వారు గ్రంథాలయంకు అందించిన కంప్యూటర్, టీవీని ప్రారంభించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భారంగా వివిధ కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్‌ను ఆమె అందజేశారు. గ్రంథాలయ మాజీ అధ్యక్షులు బండారు హనుమంతరావు, ఆత్మీయ అతిథులు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం విజయలక్ష్మి, మండలం తెదేపా అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్, ఏఎంసి వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాల ప్రసాద్, రిటైర్డ్ విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయులు పాఠకులు విరివిగా పాల్గొన్నారు.

విత్తన శుద్ధి, బీజామృతంపై అవగాహన

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కాల గ్రామాల్లో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రబి పంటకు ముందస్తు తీసుకోవాల్సిన మెలకువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాలకృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం గురువారం గ్రామంలో మినుము పంటల సాగులో మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం మరియు చర్చా గోష్ఠి నిర్వహించారు. కే.వి.కే సమన్వయ కర్త డాక్టర్ డి. సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులోరైతులుఅధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, దీని మూలంగా సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే. శాస్త్రవేత్త రేవతి, బాపట్ల వ్యవసాయ కళాశాల విదార్థినులు యు అమూల్య, యు హర్షిత, పి హేమలత, డి గీతాశ్రీ, ఎల్ హర్షిత లతోపాటు రైతులు పేకేటీ సీతారామిరెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరెడ్డి, బుధవారం బుచ్చిరెడ్డి, తాతా వీరబ్రహ్మేశ్వరరావు, సుందరరావు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల పెంపునకు వినతులు

విశాలాంధ్ర-మంగళగిరి : బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా 24న అన్ని జిల్లాల అధ్యక్షులు కలెక్టర్ల ద్వారా పీఎం-సీఎంకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు మంగళగిరిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన తెలిపారు. బీసీలకు ఏ, బి, సి, డి వర్గాల వారీగా రిజర్వేషన్లు అమలు చేయాలంటే ముందుగా కులగణన అవసరమని, మహారాష్ట్రలో సుప్రీంకోర్టు విధించిన 'ట్రిపుల్ టెస్ట్' షరతుల నేపథ్యంలో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేయడానికి కేంద్రం రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. పెంపు చేసిన బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా నిలవాలంటే షెడ్యూల్-9లో చేర్చాలని సూచించారు. ఇదే సమయంలో అగ్రవర్ణ పేదలకు 103వ రాజ్యాంగ సవరణతో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చి 50 శాతం పరిమితి దాటినా అభ్యంతరం లేవనెత్తకపోవడం ఎలా సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉన్నందున బీసీలకు న్యాయం చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని శంకరరావు కోరారు. ఈ సమావేశంలో కుమ్మర క్రాంతికుమార్, శివరాం బాబాజీ, మేకా వెంకటేశ్వరరావు, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, చిప్పాడ చందు, వాకా వెంకటేశ్వరరావు, ఆలా శివాజీ, వాడల నాగరాజు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : పానకాల స్వామి మెట్ల మార్గంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అన్నదాన మహోత్సవం భక్తులతో కిటకిటలాడింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం అందించారు. గత 30 నెలలుగా ప్రతి అమావాస్యనాడు 4 వేల మందికి నిరంతరంగా అన్నదానం కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. ఈ సేవ కార్యక్రమానికి 40 మంది దాతల సహకారం ఉందని, భక్తుల ఆశీర్వాదంతో సేవ నిరంతరం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పుప్పాల కోటేశ్వరరావు, గుర్రంటి మురహరి, కగ్గా శ్రీనివాసరావు, పెరుమాళ్ల సుబ్రహ్మణ్యం, మారం మల్లికార్జునరావు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, కోదాడ శ్రీనివాసరావు, భోజనపల్లి తాండవ, ఆలూరి ఉమామహేశ్వరరావు, గండికోట అచ్చయ్య, కటారి విష్ణుమూర్తి, ముద్రబోయిన శ్రీనివాసరావు, రెడ్డి వీర రాఘవులు, చిరుమామిళ్ల రంగారావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, పేరుబోయిన వెంకటేశ్వరరావు, పందేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న మహిళ బాలల గ్రంథాలయంలో వారం రోజుల పాటు జరిగిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయని ఆ గ్రంథాలయ అధికారి బి.శకుంతల పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నల్లమోతు రామారావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ శ్రీనివాసరావు, రిటైర్డ్ అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రెడ్డి సాంబశివరావు, యోగ గురువు ఎన్. సాంబశివరావు, వ్యాఖ్యాన సరస్వతి ప్రాసరత్న ఏవికే సుజాత,

మోహన రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రిటైర్డ్ సూపరింటెండెంట్ విబి ప్రసాద్ లింగం ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు సమయపాలన, పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. యోగా ధ్యానం వలన స్ట్రెస్ రిలీవ్ అవుతుందని అన్నారు. అలాగే యోగ లక్ష్య సాధనకు తోడ్పడుతుం దన్నారు. వివిధ రకాల పోటీల్లో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పి. కోటేశ్వరి, పి. సుధాకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతికి తలవంపులు తెస్తున్న పరువు హత్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కుల దురహంకారాన్ని తలకెక్కించుకున్న కొందరు కిరాతకులు హేయ నేరాలకు ఒడిగడుతున్నారని, కులాంతర వివాహాలు, ప్రేమలను సహించలేని వారు ఇష్టపడిన వారి బంధుమిత్రుల ప్రాణాలను నిలువునా బలిగొంటున్నారని అవగాహన సంస్థ కార్యదర్శి కొండ శివరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మధ్య వరుసగా మహబూబ్ నగర్ జిల్లాలో..అనంతపురం జిల్లాలో..సూర్యపేటలో జరిగిన అమానవీయ ఘటనలు పాతుకుపోయిన పితృస్వామ్య భావజాలాన్ని.. కుల వివక్షను కళ్లకు కడుతున్నాయన్నారు. మిర్యాలగూడలో ప్రణయ్, హైదరాబాద్‌లో హేమంత్‌ల సంఘటనలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మనసు కలిచివేశాయని, అయినా అటువంటివి జరుగుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. సమాజం అభివృద్ధి వైపు పరుగుపెడుతున్న కొద్ది విభిన్న సామాజికవర్గ వ్యక్తుల మధ్య ప్రేమ వివాహాలు జరుగుతున్నాయని, అన్నీ తెలిసి కూడా పరువు పేరున అటువంటి జంటల ఉసురుపోసుకునే పెద్దల దాష్టికాలు సమాజాన్ని కలవరపరుస్తున్నాయని ధ్వజమెత్తారు. ఆత్మీయుల మనోభావాలకు కనీస విలువ ఇవ్వకుండా అన్యాయంగా ప్రాణాలు భరించటంలో రాక్షసత్వం తప్ప పరువేముంటుందని, ఇలాంటి అమానుషాలకు పాల్పడే క్రూరులు సరైన శిక్షలకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, కులాంతర వివాహం విషయంలో పోలీసులు మానవీయతతో వేగంగా స్పందించాలని కోరారు.

ఘనంగా అక్షరాస్యతా దినోత్సవం

విశాలాంధ్ర-పెదకాకాని : శాఖా గ్రంథాలయంలో అక్షరాస్యతా దినోత్సవం, డిజిటల్ గ్రంథాలయాలు, చదవడం మాకిష్టంపై ప్రజలకు, పాఠకులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, 58వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల ముగింపు ఉత్సవం, బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా పెదకాకాని గ్రామ సర్పంచ్ గోళ్ళ స్వరూపాణి, ఉప సర్పంచ్ వలివేటి మురళీకృష్ణ, లింగంగుంట సాల్మన్ రాజు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్.సంగీతరావు, పి.మంత్రయ్య, బి.ప్రవీణ్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి శ్రీ సాయి సిద్దార్థ ప్లే మోడల్ స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో చక్కని డాన్స్ ప్రదర్శించారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని అన్నారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ శాఖా గ్రంథాలయంలో మంచి పుస్తకాలు ఉన్నాయని, ఇంటర్నెట్ సౌకర్యం కూడా ఉన్నదని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. గ్రంథాలయాధికారి నంద్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ప్రియాంక టీచర్, ప్రభాకర్, ఏసుపాదం, బుజ్జి, విద్యార్థులు పాల్గొన్నారు.

26న రాజ్యాంగ వజ్రోత్సవ సభ

విశాలాంధ్ర-తుళ్లూరు : ఈ నెల 26న మండల కేంద్రమైన తుళ్లూరులోని హెచ్ఎస్ఆర్ కల్యాణ మండపంలో రాజ్యాంగ వజ్రోత్సవ సభ జరుగుతుందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అమరావతి దళిత జేఏసీ కో కన్వీనర్ మేరిగ నాగేశ్వరరావు, ఏపీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ధనేకుల సుబ్బారావు పాల్గొంటారని తెలిపారు.

పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తక్కెళ్లపాడులోని గుంటూరు నగర పాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ పంపింగ్ రిజర్వాయర్ కి వెళ్లే ప్రధాన పైప్ లైన్ పై ఏర్పడిన లీకు మరమత్తు పనులను నిర్దేశిత గడువుకి ముందే పూర్తి చేసి సరఫరా పునరుద్దరణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం హెడ్ వాటర్ వర్క్స్‌లో జరుగుతున్న పైప్ లైన్ లీకు మరమత్తు పనులను కమిషనర్ తనిఖీ చేశారు. పనుల ప్రాధాన్యత దృష్ట్యా ఈఈ కోటేశ్వరరావు నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో స్థానిక పొత్తూరువారితోటలోని శ్రీ మహాకవి తిక్కన ఎస్‌పీకేహెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'మాదకద్రవ్యాలు-ఆరోగ్యంపై ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, ప్రస్తుతం గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, చెరస్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై, కొంతమంది యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయని, వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం 1972 పోలీసు శాఖకు అందించాలని కోరారు. అనంతరం పెదకాకాని మండల విద్యాశాఖ అధికారి బీవీ రమణయ్య మాట్లాడారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ

విశాలాంధ్ర-తెనాలి : నెహ్రూరోడ్డులోని గ్రేడ్ -1 శాఖాగ్రంథాలయంలో ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎం.ఈ.ఓ.-1 యం.లక్ష్మీనారాయణ, ఎం.ఈ.ఓ. -2 వి. జయంతిబాబు పాల్గొన్నారు. ఆత్మీయ అతిథిగా ఆలపాటి కళాపీఠం శాశ్వత సభ్యులు పావులూరి శ్రీనివాసరావు, గౌరవ అతిథిగా వెలగా మానవేంద్ర పాల్గొన్నారు. ముందుగా సభలో మధురగాయకులు వెంపటి సత్యనారాయణ ప్రార్థనా గీతం ఆలపించారు. ఆలపాటి కళాపీఠం అధ్యక్షులు అయినాల మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈఎల్‌వి అప్పారావు సభా పరిచయం నిర్వహించారు. సభలో శ్రీగద్వాల సోమన్న రచించిన పాలపిట్ట గ్రంథమును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మధుర కవి నాళం కృష్ణారావు అవార్డు శ్రీరాయప్రోలు జగదీశ్‌శర్మకు, బాలబంధు శ్రీ సమతారావు అవార్డు గద్వాల సోమన్నకు, ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ అవార్డు సింహాద్రివాణికు, డాక్టర్ వెలగా వెంకటప్ప అవార్డు కావూరి రమాదేవికు అవార్డుల ప్రదానం జరిగింది. నవంబరు 14 నుండి 20వ తేదీ వరకు జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అతిథులచే బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ యస్.లావణ్య సుధ, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం వలన ఏకాగ్రత పెరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి వి.జయంత్‌బాబు తెలిపారు. గురువారం కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు ముగింపు సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.జయంత్‌బాబు విద్యార్థులు ఎక్కువగా పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందాలన్నారు. జిల్లాశాఖ గ్రంథాలయ కార్యదర్శి వంకధార సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ ఈ వారం రోజులు ప్రముఖుల ప్రసంగాలతో గ్రంథాలయాలు కళకళలాడాయన్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత, స్వరలయ వ్యవస్థాపకులు సాయి లక్కరాజు బహుమతులను అందజేశారు. పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, చల్లగాలి శ్రీదేవి, తన్నీరు శివశంకరరావు, అలపర్తి వెంకటేశ్వరరావు, షేక్ నాగుల్ షరీఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లలిత హాస్పిటల్‌లో పురుషుల ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా నవంబర్ 25వ తేదీ వరకు గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 'పురుషుల ఆరోగ్యం'పై స్క్రీనింగ్ క్యాంపు జరుగుతుందని అడ్వాన్స్ కార్డియో వాస్క్యులర్ ఇంటర్వెన్షన్ విభాగాధిపతి డాక్టర్ పోలవరపు అనురాగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ క్యాంపును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారి జీవితంలో పురుషులు ఎదుర్కొనే సవాళ్లు, ఒత్తిడి, అలవాట్లు అలాగే జీవనశైలి కారణంగా వచ్చే బిపి, డయాబెటిస్, గుండె సమస్యలు, పక్షవాతలను త్వరగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిపి, బ్లడ్ షుగర్, బిఎంఐ, ఈసీజీ, హెచ్ బిఏ-1సి, లిపిడ్ ప్రొఫైల్, సీరం క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా చేస్తారన్నారు. అవసరమైన వారికి 50 శాతం రాయితీతో ఇతర పరీక్షలు చేస్తామన్నారు. ముప్పై సంవత్సరాలు పైబడిన పురుషులు ముఖ్యంగా బిపి, షుగర్ ఉన్నవారు.. కుటుంబంలో గుండె జబ్బులు, పక్షవాతం, ధూమపానం, మద్యపానం, గురక పెట్టేవారు, నిద్రలో శ్వాస ఆడక పోవడం వంటి సమస్యలు ఉన్నవారు, థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు, ఊబకాయం, గైనికోమాస్టియా, హెర్నియా, లైంగిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, వెరికోస్ వీన్స్ సమస్యలు ఉన్నవారు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూరాలజిస్ట్ డాక్టర్ శరవణ కుమార్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ జయదీప్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రత్నాకర్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ప్రదీప్, పల్మనాలజిస్ట్ డాక్టర్ ఉజ్వల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-చిలకలూరి పేట: మురికిపూడి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో ముఖ్య అతిథులుగా శ్రీమతి కందిమల్ల శారదాంబ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం డి. ధనలక్ష్మి పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి స్వర్ణ ఏసుబాబు గారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముందుగా డి.ధనలక్ష్మి మాట్లాడుతూ 'ఊరికో గ్రంథాలయం, ఇంటికో స్వచ్ఛాలయం' నినాదం కావాలి అని ఆకాంక్షించారు. అనంతరం గ్రంథాలయాధికారి స్వర్ణ ఏసు బాబు ఆధ్వర్యంలో వివిధ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను చూపించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

విశాలాంధ్ర-ఈపూరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండలంలోని ముప్పాళ్ళ శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హెచ్ఎం ఎంపీపీ స్కూల్ ముప్పాళ్ళ ఎం.నాగేశ్వరరావు నాయక్, చెన్నుబో యిన అప్పారావు, ముప్పాళ్ళ మల్లయ్య, షేక్ మహబూబ్ మరియు సయ్యద్ యాసిర్ సుల్తానా హాజరయ్యారు. అతిథులు ప్రసంగిస్తూ గ్రంథాలయాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి ఎస్. నాగలక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారోత్సవాల్లో నిర్వహించిన పలు పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

విశాలాంధ్ర-అమరావతి: శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా గ్రంథాలయ ఇన్చార్జి ఎం.వెంకాయమ్మ ఆధ్వర్యంలో సభా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీపీ మేకల హనుమంతరావు, ఆర్వివిఎన్ కాలేజీ కరస్పాండెంట్ చేకూరి జాజిబాబు తదితరులు ప్రసంగించారు. చదువు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసే వివిధ పుస్తక పఠనం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

విశాలాంధ్ర - దాచేపల్లి : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. అందులో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శివపార్వతి, ప్రధానోపాధ్యాయుడు కాకుమాను మోజెస్, వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు తగరం ఆనంద్ కుమార్, కోసూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- దుర్గి: చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. ఒక మంచి పుస్తకం కొనుక్కో అని కందుకూరి వీరేశలింగం మాటలను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ యేచూరి రమేష్ బాబు గుర్తు చేశారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమమునకు గ్రంథాలయ అధికారి పి.వేణుగోపి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద,ఎంపీడీఓ పి.సుగుణ,ఎంఈఓ బెంజిమెన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాని వినియోగించుకుని విజ్ఞానాన్ని పొందాలని, తద్వారా పుస్తక పఠనం అలవరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ అబ్బాస్, అనంతరామయ్య, లక్ష్మీనారాయణ, యర్రం ఏడుకొండలు, యెనుముల ఏడుకొండలు, పున్నారావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం...

విశాలాంధ్ర-వినుకొండ: పాడి పశువులు ఉన్న రైతులు ప్రభుత్వం సబ్సిడీపై గేదెలకు ఆడదూడ జన్మించే సెక్స్ స్టార్టెడ్ సెమెన్ ను సద్వినియోగం చేసు కోవాలని వినుకొండ ఏరియా అసిస్టెంట్ డైరెక్టర్ నేలవల్లి శ్రీరాములు తెలిపారు. వినుకొండ మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 24 గేదేలకు గర్భకోశ, చూడి పరీక్షలు, 22 గేదేలకు సాధారణ చికిత్సలకు వైద్యం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మండలం పశువైద్యాధికారి డాక్టర్ పి.అమీర్ భాషా, నూజండ్ల మండలం పశువైద్యాధికారి డాక్టర్ డి.శివాజీ, గ్రామ నాయకులు మాదినేని ఆంజనేయులు, గుమ్మా సీతా రామయ్య, గుమ్మా మల్లికార్జున, షేక్ పెద్ద నాగూర్ వలి, పశుసంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరం ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించాం: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-నాదెండ్ల: ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడలేని గత పాలకులు, విషపూరిత కల్తీ మద్యాన్ని ఏరులై పారించి అమాయకుల ప్రాణాలు తీసి తమ ఖజానా నింపుకోవడంలో మాత్రం ప్రపంచస్థాయిలో పేరు పొందారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 30 వేల జనాభా ఉన్న గణ పవరం గ్రామానికి పరిశుభ్రమైన తాగునీరు అందిం చడం గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిం చిన అవినీతి మంత్రికి చేతకాలేదన్న ప్రత్తిపాటి.. డబ్బు యావతో ప్రజల ప్రాణాల్ని గాలికి వదిలేసి, ఆరోగ్యశాఖను అనారోగ్యానికి కేరాఫ్ గా మార్చారని మండిపడ్డారు. గురువారం ఆయన కూటమి నాయకులతో కలిసి గ్రామ తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేయించిన ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. అనంతరం ప్రజలతో మాట్లాడి నీటి సరఫరాపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల తాగునీటి సమస్య పరిష్క రించేందుకు రూ.34 లక్షల నిధులు కేటాయించి నూతన ఫిల్టర్ బెడ్లు ఏర్పా టు చేశారన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ సహకా రంతో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమైందన్నారు. స్థానిక రాజీవ్ గాంధీ కాలనీ వాసుల సమ స్యల్ని జనసేన ఇన్ ఛార్జ్ తోట రాజా రమేష్ తన దృష్టికి తీసుకొచ్చారన్న ప్రత్తిపాటి.. కాలనీ వాసులకు త్వరలోనే శ్మశాన వాటికకు అవసరమైన స్థలం కేటాయించేలా చూస్తామన్నారు. అదే విధంగా రోడ్లు, డ్రైనేజ్‌లను నిర్మించేలా అధికారులకు తగిన ఆదేశాలిస్తామని ప్రత్తిపాటి చెప్పారు.

మృతుల కుటుంబాలకు బీమా చెక్కులు అందజేత

విశాలాంధ్ర-వినుకొండ: కారుమంచికి చెందిన టీడీపీ కార్యకర్తలు షేక్ మస్తాన్ వలి, బత్తుల యశోద కుమారి, బత్తుల నాగమూర్తమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గ్రామంలోని వారి కుటుంబాలను పరామర్శించారు. పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం నగదును చెక్కుల రూపంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేస్తూ మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండడం పార్టీ బాధ్యత అన్నారు. మృతి చెందిన కార్యకర్తల సేవలను గుర్తు చేసుకుంటూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కష్టకాలంలో టీడీపీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల నిరసన

విశాలాంధ్ర-పెదకూరపాడు: వీఆర్ఏలకు పే స్కేలు జీతాలు, ప్రమోషన్లు, నామిని సమస్య పరిష్కారం చేయక పోతే ఉద్యమిస్తామని వీఆర్ ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ అన్నారు. ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పెదకూరపాడులో మండల గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కార్యా లయం వద్ద నిరసన చేపట్టి తహశీల్దార్ ధనలక్ష్మికి వినతి పత్రం అందించారు.

ఫిర్యాదులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-దుర్గి: రెవిన్యూ సేవలపై ఫిర్యాదులు రాకుండా రెవిన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గురజాల రెవిన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు,సర్వే అసిస్టెంట్లతో పెండింగ్ సమస్యలపై ఆయన రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎపి సేవ,మీ సేవ,రీసర్వే,తదితర సేవలపై ఫిర్యాదులు వస్తున్నాయని రాకుండా చూసుకోవాలని సూచించారు. పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేసి సర్టిఫికేట్లు అర్జీదారులకు అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ కరుణ కుమార్,ఆర్ ఐ యోబు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఉన్నారు.

నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-అమరావతి: మండల పరిధిలోనే 14మైలులోని వీనస్ హైస్కూల్ విద్యార్థులతో, ముత్తయపాలెం గ్రామంలో పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్ వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అమరావతి పోలీసులు ఎస్సై అమీర్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు చట్టపరమైన అంశాలు బోధించారు. అనంతరం ముత్తయపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అమీర్ మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర- రొంపిచర్ల: బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ,పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. నరసరావుపేట పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ పి.రామారావు వైద్య సేవలు అందించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సబ్సిడీ పై గడ్డి జొన్నలు,లింగ నిర్ధారణ వీర్యం పంపిణీ చేస్తుందని అన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో 48 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స,12 పశువులకు గర్భనిర్ధారణ,8 పశువులకు కృత్రిమ గర్భధారణ పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా 150 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. పశు వైద్యాధికారులు డాక్టర్ సాయి మహేష్ రెడ్డి, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు

బహిరంగ జంతు వధ నిషేధం

విశాలాంధ్ర-వినుకొండ : మున్సి పల్ కమిషనర్ సుభాష్ చంద్ర బోస్, సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో బహిరంగంగా జంతువధ నిర్వ హించే ప్రాంతాలపై పోలీస్ శాఖ సహకారంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పట్ట ణంలోని నడిబొడ్డున ఎన్నో ఏళ్లుగా బహిరంగంగా, పాదచారులకు భక్తులకు అసౌకర్యంగా పరిణమిస్తున్న ముఖ్యమైన సమస్య పల్నాడు రోడ్ స్వీపర్స్ కాలనీ నందు ప్రతి గురువారం, ఆదివారం జరిపే జంతువధ కార్యక్రమం పూర్తిగా నిషేధించామని, తమ బీఫ్ స్టాల్స్‌ను తిమ్మయపాలెం రోడ్ నందు కబేళా వద్దకు మార్చుకోవాలని, ప్రజలు కూడా ఈ విషయాన్ని గమనించి పురపాలక సంఘంకు సహకరించాల్సిందిగా కోరారు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉదయలక్ష్మి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన మైనార్టీ కమిషన్ చైర్మన్

విశాలాంధ్ర-యడ్లపాడు: లూథరన్ ఉన్నత పాఠ శాల భవిష్యత్ కార్యాచరణ న్యాయస్థానం, ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాలకు లోబడి వుంటుందని రాష్ట్ర మైనార్టీ కమిషన్ యాక్టివ్ చైర్మన్ డాక్టర్ జాషువా దానియల్ పేర్కొన్నారు. గురువారం ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు, రెవిన్యూ అధికారులతో మాట్లాడారు. పాఠశాల భవనం, ఆటస్థలంలో, వెనుక వైపు వున్న ఖాళీ స్థలాలను పరిశీలించారు. పాఠశాలకు పూర్వవైభవం తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఆలోచన చేయాలని సూచించారు. పాఠశాల బలోపేతానికి విద్యార్థుల సమీకరణ అవసరమన్నారు. తాను కూడా లూథరన్ పాఠశాల విద్యార్థినేనన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్తి సహ కారం అందిస్తామన్నారు. ఉపాధ్యాయులను విద్యార్థుల చేరికల ప్రక్రియను వేగవంతంగా చేయాలని సూచించారు. కమిషన్ ద్వారా ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైన అందించేం దుకు సిద్ధంగా వున్నామన్నారు. పాఠశాల పునర్ వైభవాన్ని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టం చేసారు. రిటైర్డ్ జడ్జి జస్టిస్, ఏఈఎల్సి అడ్మినిస్ట్రేటర్ జోసఫ్ పివిస్, ఏఈఎల్సి సెక్రటరీ కంట్రోల్ కె.రత్నకుమార్, డిఈఓ ఎల్.చంద్రకళ, స్కూల్ ఎడ్యుకేషన్ జిల్లా ఏడి ఉదయ్ భాస్కర్, నరసరావుపేట డిప్యూటీ డిఈఓ ఎస్ఎం సుభాని, యడ్లపాడు తహశీల్దార్ జెట్టి విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక ప్రగతిలో సహకార బ్యాంకులు కీలకం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రైతుల ఆర్థిక, సామాజిక ప్రగతిలో కేంద్ర సహకార బ్యాంకులు, సహకార సంఘాలది కీలకపాత్ర అని, వాటి బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతోధికంగా కృషి చేస్తున్నాయని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు గృహ నిర్మాణం, పిల్లల చదువులు, డ్వాక్రా సంఘాలకు కూడా రుణాలిస్తూ డీసీసీబీలు పరిధిని విస్తరిస్తూ ఉండడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. శావల్యాపురంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. జీవి ఆంజనేయులు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన

మల్లికార్జునరావు పాల్గొన్నారు. సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. జీవీ మాట్లాడుతూ. నెహ్రూ హయంలో పంచవర్షప్రణాళికల్లో భాగంగా మొదలు పెట్టిన కేంద్ర సహకార బ్యాంకుల వ్యవస్థ నేడు మహా వృక్షంగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆప్కాబ్ ద్వారా కోట్లాది రూపాయల నిధులిస్తూ సహకార సంఘాలను బలోపేతం చేస్తోందని, కేంద్రంలో మోదీ సర్కార్ రూ.20 లక్షల కోట్లతో వీటి మెరుగుదలకు ఖర్చు చేస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పావలా వడ్డీ, రూ.లక్ష లోపు వడ్డీ లేని రుణాలు, పంటల బీమా అన్నీ నిర్వీర్యం చేశారని వాపోయారు. ఫలితంగానే మద్దతు ధరలు లేక పంట నష్ట పరిహారాల్లేక రైతు ఆత్మహత్యల్లో నాడు ఏపీ రెండవ స్థానంలో నిలిచిందని, కూటమి ప్రభుత్వంలో ఆ దుస్థితి మార్చుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శావల్యాపురం సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం పాల్గొన్నారు.

చిన్నప్పకు న్యాయం చేయాలి: మాల మహాసభ

విశాలాంధ్ర-మంగళగిరి : నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన దళితుడు వంకదార చిన్నప్పకు ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమిని ఆక్రమించేందుకు కుమ్మరి దస్తగిరి(ఆర్ఎంపీ వైద్యుడు) చేసిన ప్రయత్నాలను పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు ఆరోపించారు. గురువారం మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో బాధితుడు చిన్నప్పతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన ఆయన భూమి వివాదంపై పోలీసుల నిర్లక్ష్య ధోరణిని ఖండించారు. మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ చిన్నప్ప ఫిర్యాదుపై కేసు ఉన్నప్పటికీ, సంబంధిత సీఐ రమేష్ బాబు అధికార దుర్వినియోగం చేస్తూ చిన్నప్పపైనే

తప్పుడు కేసులు నమోదు చేసి రౌడీషీట్ తెరిచాడని మల్లెల వెంకట్రావు పేర్కొన్నారు. ప్రభుత్వం చిన్నప్పకు ఇచ్చిన భూమిని కబ్జా చేసిన దస్తగిరిని అరెస్టు చేయకుండా అతనిని కాపాడుతున్న సీఐ రమేష్ బాబును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్-రెవెన్యూ శాఖల్లో కొనసాగుతున్న అక్రమాలు, లంచగొండి అధికారుల దౌర్జన్యాలను అరికట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎస్సీ-ఎస్టీ సమస్యలపై ప్రతి రెండు నెలలకు ఒకసారి సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మంత్రి లోకేష్‌కు మాల సంఘ నాయకులు విన్నవించారని చెప్పారు. బాధితుడు చిన్నప్ప మాట్లాడుతూ డీజీపీ కార్యాలయంలో తనపై ఉన్న ప్రాణహానిని వివరించామని, గ్రామంలోకి అడుగుపెట్టినా అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని బాధితుడు చిన్నప్ప ఈ సందర్భంగా తెలిపారు. తాను న్యాయం అడిగే హక్కు మాత్రమే వినియోగించుకున్నానని, తమ కుటుంబం భయంతో జీవిస్తోందని చిన్నప్ప ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గోదా జాన్ పాల్, ఆవుల దేవరత్నం, వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు వంకదార రవికుమార్, శీలం శ్రీనివాసరావు, సేవ సామేలు పాల్గొన్నారు.

గ్రామాలకు శాపంగా అనధికార విలీనం: ప్రత్తిపాటి

విశాలాంధ్ర- చిలకలూరిపేట: గత ప్రభుత్వం, గత అవినీతి మంత్రి గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాల్ని గాలికి వదిలేశారని, స్వప్రయోజనాల కోసం ఆనాడు అనధికారికంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పబ్బం గడుపుకున్నారు గానీ, గ్రామాల అభివృద్ధి, ప్రజాసమ్యల్ని పట్టించుకోలేదని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన కూటమి నాయకులతో కలిసి

పసుమర్రులో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. అనధికార మున్సిపల్ ఎన్నికలతో అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ నిధులు లేక నాలుగు గ్రామాలు ఆరున్నరేళ్లపాటు అభివృద్ధికి దూరమయ్యాయని, వైసీపీ పాలన ప్రజలకు శాపంగా మారిందని ప్రత్తిపాటి చెప్పారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ సహకారంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి రూ.10లక్షలు, ఉర్దూ ప్రైమరీ స్కూల్ కు రూ.10 లక్షలు మంజూరు అయ్యాయని.. ఆ పనులతో పాటు రూ.6లక్షలతో నిర్మించే గ్రావెల్ రోడ్డు పనులకు నేడు శంఖుస్థాపన చేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ల సమస్యపై జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడానన్న ప్రత్తిపాటి.. త్వరలోనే వాటికి సంబంధించిన టెండర్లు పిలవనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు జాలాది సుబ్బారావు, శ్రీనివాసరావు, గద్దె చౌదరి, చైతన్య, కిషోర్, శరత్, రఫీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా కురగల్లు, నిడమర్రు గ్రామాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మంగళగిరి గ్రామీణ సీఐ ఏవీ బ్రహ్మం, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్‌లు వేగవంతం చేశారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ వాహనాల రాకపోకలను సక్రమంగా నిర్వహించేందుకు పలు సూచనలు జారీ చేశారు. మంగళగిరి మండలంలోని కురగల్లు-నిడమర్రు ప్రాంతాల్లో ఇటీవల పెరిగిన ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో మంగళగిరి గ్రామీణ సీఐ ఏవి బ్రహ్మం, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్‌లు సమన్వయంతో పలు చర్యలు చేపట్టారు. ప్రముఖ విశ్వవిద్యాలయాలకు చెందిన బస్సుల రాకపోకలు, అలాగే ప్రాంతంలో సాగుతున్న నిర్మాణ పనుల కారణంగా భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ప్రమాదాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గతంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లతో పాటు, ఇటీవలి వర్షాలు, వాహనాల ఒత్తిడితో ఏర్పడిన రహదారి గుంతలను స్థానిక కన్స్ట్రక్షన్ కంపెనీల సహాయంతో మట్టితో పూడ్చి చదును చేసే పనులను వారు చేపట్టారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి దుకాణాన్ని సందర్శించి, షాపుల ఎదుట వాహనాలను నిలిపితే ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాల అవకాశాలు పెరుగుతాయని దుకాణదారులకు వివరిస్తూ వాహనాలు రోడ్డు పక్కన నిలపకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

కార్యకర్త కుటుంబానికి బొల్లా ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వినుకొండ: కార్యకర్తలకు ఎల్లప్పుడు పార్టీ అండగా ఉంటుందని వైసీపీ పిఏసి మెంబర్, మాజీ శాసనసభ్యులు బొల్లా

బ్రహ్మనాయుడు అన్నారు. ఇటీవల టిడిపి నాయకులు చేతిలో కత్తిపోట్లకు గురై ఇబ్బందులు పడుతున్న టీ అన్నారం గ్రామానికి చెందిన భీమనాదం వెంకట ప్రసాద్ వారి సతీమణి శ్రావణిలకు ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి వెంకట ప్రసాద్ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేయగా, బొల్లా బ్రహ్మనాయుడు అదనంగా రూ.1 లక్ష సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టి అన్నారం గ్రామంలో గత ఎన్నికల ఏజెంట్ నిలబడడనే అక్కసుతో భీమనాదం వెంకట ప్రసాద్‌పై గ్రామ టిడిపి నాయకులు కత్తితో దాడి చేశారని, 45 రోజులు చికిత్స అనంతరం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడని అన్నారు. ఇప్పటివరకు పోలీసులు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయలేదని, నామమాత్రపు కేసులు నమోదు చేసి నేరస్తులు వదిలిపెట్టారని విమర్శించారు. ప్రస్తుతం వినుకొండ టౌన్ సీఐ, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మెప్పుకోసం వైసీపీ కార్యకర్తలపై ఆధారం లేని కేసులు పెడుతూ థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తూ వేధిస్తున్నారని అన్నారు. కేసులకు భయపడబోమని న్యాయ పోరాటానికి దిగి వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా వైసీపీ కార్యకర్తలను వేధించడం మానుకొని అభివృద్ధి కోసం కృషి చేయాలని హితవు పలికారు. కార్యకర్తలకు ఎలాంటి హాని జరిగిన వారికి అండగా ఉంటామని, అన్ని విధాలుగా వారి తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

నెహ్రూనికేతన్ ప్రకాశరావుకు నివాళి

విశాలాంధ్ర-తెనాలి : బుధవారం మరణించిన నెహ్రూనికేతన్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డి.వి. ప్రకాశరావు పార్థివ దేహాన్ని గురువారం పలువురు సందర్శించి నివాళులర్పించారు.

ప్రకాశరావు ప్రాణప్రదంగా భావించే బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. శుక్రవారం ఉదయం10 గంటలకు బిక్షావతి బజారులోని స్వగృహం నుండి అంతిమయాత్ర ప్రారంభమౌతుందని ప్రకాశరావు కుమారుడు మురళీకాంత్ వి.దాసరి తెలిపారు. ప్రకాశరావు భౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, వి.ఎస్.ఆర్. అండ్ ఎన్.వి. ఆర్ . కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, వివేక విద్యా సంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి. సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసన శంకరరావు, మానవత తెనాలి ఛైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్, అధ్యక్షుడు పి. వాసు, కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షుడు ఓంకార్ ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, ప్రైవేటు అన్ ఎయిడెడ్ సూల్స్ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ బి. పోతిరెడ్డి, రోజరీ చంద్రశేఖరరెడ్డి, నవోదయ రాంబాబు, సెయింట్‌జాన్స్ కరస్పాండెంట్ సూరజ్‌మోహన్, మాంటిస్సోరి ప్రిన్సిపల్ జేమ్స్ మోర్లే, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ పావని ప్రియాంక, డాక్టర్ రాధిక, డాక్టర్ జశ్వంత్, డాక్టర్ శ్యామ్ ప్రసాద్, డాక్టర్ హర్ష, కఠారి హరీష్, పలువురు అశ్రు నయనాలతో నివాళులర్పించారు.

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.No.948/2025. in O.S.No. 384/2018

బిట్వీన్:

కాలారి వెంకటేశ్వరరావు ... పిటీషనర్/వాది

అండ్

కాలారి నారాయణ అండ్ అదర్స్ ... రెస్పాండెంట్లు

టు.

R.2 : **అంబటి అన్నపూర్ణమ్మ** W/o **అంబటి వెంకటేశ్వరరావు,** హిందూ, వయసు 69 సం.లు, నివాసం, డోర్ నెం.. 1-24, లచ్చన గుడిపూడి గ్రామము, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా మంగళగిరి జె.సి.జె.సి పరిధిలో.

పై నెంబరు పిటీషను **ఐ.ఎ.నెం.948/2025** ను దావాలో మిమ్ములను **2వ ప్రతివాదిగా** చేర్చాలని కోరుతూ దాఖలు చేయగా ఈ పిటీషన్ లో కోర్టు వారు మీకు నోటీసులు జారీ చేసినను మీరు కోర్టుకు హాజరు కాక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేసి ఉన్నారు. కనుక పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంట్ అయిన మీరు సదరు ఆర్డర్ ప్రకారము **ది.27-11-2025న ఉదయం 10.30 గంటలకు** పై తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణ తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడం అయినది.

(కోర్టు వారి ఆదేశాల మేరకు)

వాయిదా తేది: 27-11-2025

నేలవల్లి శ్రీనివాసరావు

పిటీషనరు/ వాది తరపు అడ్వకేట్, గుంటూరు

లింకు దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, కొప్పురావూరు గ్రామం, రామాలయం దగ్గర, డోరు నెం.1-92/1రు కాపురస్తులు మాదల సాంబశివరావు గారి కుమారుడు **మాదల వెంకటరావు** (సెల్: 9396709170) అను నేను తెలియజేయునది. ది.16-10-2025న నా తల్లిగారైన మాదల శివ నాగేంద్రం గారి నుండి నా పేరిటకు రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం. 5008/2025 (పెదకాకాని ఎస్ఆర్ఓ) నకు లింకు దస్తావేజు అయిన శెటిల్‌మెంట్ దస్తావేజు నెం.1423/1957రు ఒరిజినల్‌ను ది.05-11-2025న గోరంట్లలోని నా బంధువుల ఇంటి నుండి గోరంట్ల సెంటర్‌లోని ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం ఆటోలో వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, ఏటుకూరు, డోరు నెం.4-128రు కాపురస్తులు తన్నీరు కృష్ణ గారి భార్య **తన్నీరు లక్ష్మి** (సెల్: 9440149197) అను నేను తెలియజేయునది. నా తల్లిగారైన యర్రంశెట్టి వెంకాయమ్మ గారి పేరటికి గుంటూరు ఎస్ఆర్ఓ నందు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. 11427/2000రు ఒరిజినల్‌ను నేను ది.11-11-2025న లాడ్జి సెంటర్ నుండి అరండల్‌పేట 9వ లైనుకు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో వడిపోయినది. నా తల్లిగారు ది.15-07-2022న మరణించినారు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

CHANGE OF NAME

I, **MABUCHAN CHAGALAMARRI** (Old Name), W/o. **CHAGALAMARRI SIDDAVALI**, Resident of Door No.91-7-313/1-FF, SSS Sai Residency, N G G O Colony, Venugopala Nagar, Guntur, Guntur District, Andhra Pradesh - 522004. I have changed my name as **PRABHALAVEETI MABUJAN** (New Name) W/o. **CHAGALAMARRI SIDDAVALI**. Hereafter my name is known as **PRABHALAVEETI MABUJAN** (New Name) W/o. **CHAGALAMARRI SIDDAVALI**.

Tender Notice No. SFURTI/PSC-C&M/02/21-22
World Peace Gospal Association

Sealed Tenders are invited by World Peace Gospal Association, from Supplier of Machinery for the Chilli Powder Packing of Phirangipuram Spices Cluster under SFURTI Scheme.

The tender schedule can be downloaded from **www.fmc.org.in, www.dslrconsultancy.com.** The last date for submission of tenders is upto **1700 Hrs on 30.11.2025. Cell: 7396632431.**

Sd/- Chief Executive Officer
World Peace Gospal Association

సీపీఐ శతాబ్ది మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : సీపీఐ వందేళ్ళ పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో శతాబ్ది మహాసభ ఘనంగా నిర్వహించనున్నట్లు సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ తెలిపారు. గురువారం మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువు శాఖ సమావేశానికి గంజి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత రైతులు విద్యా రంగానికి చేసిన హామీలు అమలు కావడంలేదని అన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తానని చెప్పి ఏళ్ల గడుస్తున్నా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు అమలు పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై మరోసారి ఆర్థిక భారం విధిస్తున్నారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, ఉడతా ప్రసాద్, ఎన్.వెంకటేశ్వరరావు, డి.గృహలక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక సీపీఐ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. సారమ్మ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ లలిత హాజరయ్యారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ కమిషనర్ దగ్గర మాట్లాడిన అంశాలన్నింటినీ, డిసెంబర్ నెల 12వ తేదీ చలో కలెక్టరేట్ కార్యాలయాల నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలని వర్కర్స్‌కు పిలుపునిచ్చారు. బకాయి బిల్లులు, వేతనాలు, నెల నెల సక్రమంగా చెల్లించాలని ప్రభుత్వానికి తెలిపారు. యాప్స్ అన్నిటిని సవరించాలని, కొత్త మొబైల్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలన్నీ అందరికీ వర్తింపచేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన సరుకులు సప్లై చేయాలని రైస్, దాల్, ఆయిల్ సప్లై చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఎగ్స్ మిల్క్ సకాలంలో సప్లై చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టీచర్లు బి.శివ పార్వతి, ఎం.పద్మ , జి.సుజాత, ఎస్. మరియమ్మ, ఎస్.కె షర్మిల, రమాదేవి, నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఆర్.వందనం పాల్గొన్నారు.

ఏఎన్‌యూ దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఏఎన్‌యూ దూరవిద్య కేంద్రం జూలై-ఆగస్టు పీజీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ విడుదల చేశారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎం.కామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎల్ఐఎస్సీ, బీఎల్ఐఎస్సీ తదితర కోర్సుల ఫలితాలు ప్రకటించారు. రీవాల్యుయేషన్‌కు ప్రతి పేపర్‌కి రూ.960 చొప్పున ఈ నెల 29లోగా చెల్లించి, దరఖాస్తులు డిసెంబర్ 2లోగా సమర్పించాలని సూచించారు. వివరాలు వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జైనలుద్దీన్, కృష్ణవేణి, కోదండపాణి, వెంకటప్ప రెడ్డి, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు శాశ్వత భవనానికి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు శాశ్వత భవనం ఏర్పాటు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, కమ్యూనిస్టు ఇండియా జాతీయ కార్యదర్శి తోట సంగమేశ్వర రావు(సంగమ్) ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అమరావతి సిటీ సివిల్ కోర్టు నిమిత్తం నిర్మించిన భవనంలోనే తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్వహణ జరుగుతోందని, అందువల్ల హైకోర్టుకు శాశ్వత భవనం ఏర్పాటుకు తక్షణ చర్యలు అవసరమని అన్నారు.

23న దాచేపల్లికి సినీ నటుడు ఆలీ రాక

విశాలాంధ్ర – దాచేపల్లి : ప్రముఖ సినీ నటుడు ఆలీ ఈ నెల 23న దాచేపల్లి వస్తున్నారు. అల్ నూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక నూర్ మసీదులో కుట్టు పనిపై మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. నాలుగు నెలల నుంచి సాగిన ఈ శిక్షణ తరగతుల్లో 140 మంది మహిళలు కుట్టు పని నేర్చుకున్నారు. అందులో 100 మందికి ఉచితంగా కుట్టు మిషన్లు ఇస్తున్నారు. వాటిని సినీ నటుడు ఆలీ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరపాలక సంస్థ పరిధిలో హెవీ లోడర్ వాహనాలు రాత్రి 10నుండి ఉదయం 6 గంటల వరకే అనుమతి ఉందని, నిబంధనలు మీరిన వాహనాలను సీజ్ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో ట్రాన్స్‌పోర్ట్, ట్రాఫిక్ పోలీస్, జీఎంసి అధికారులతో రోడ్ భద్రత కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీఎంసీ పరిధిలో గత ఏడాది కాలంగా విస్తృతంగా ప్రజాసౌకర్యార్థం ఎండ్ టు ఎండ్ సిసి లేదా బిటి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. పరిధికి మించి లోడ్ తో భారీ వాహనాలు నగరంలో విశృంఖలంగా రావడం వలన రోడ్, డ్రైన్ నెట్ వర్క్ సిస్టం దెబ్బతింటుం దన్నారు. అలాగే వాహనాల్లోని ఇసుక, కంకర రోడ్ల మీద పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెచ్చారన్నారు. ఇప్పటికే పలుమార్లు ఆయా వాహనాలను నిలిపి వివరించినా మార్పు లేదన్నారు. నగర ప్రజలు కూడా రాత్రి 10 గంటలకి ముందు, ఉదయం 6 గంటల తర్వాత ఎక్కడైనా భారీ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నగరంలో గమనిస్తే జీఎంసి కాల్ సెంటర్ 08632345103కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కొత్తపేటలోని వివిధ హాస్పిటల్స్ సెల్లార్లను పార్కింగ్ కే వినియోగించాలని, రోడ్ల మీద పార్కింగ్ చేపడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జీఎంసి సిటీ ప్లానర్ రాంబాబు, ఆర్టీఓ శ్రీహరి, ఎంవిఐ సౌజన్య, పట్టాభిపురం సిఐ వెంకటేశ్వర్లు, వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక గ్రీవెన్స్

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహించే ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు అందించేందుకు శుక్రవారం సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని నగర కమిషనర్ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కారంపూడి: కాకానివారిపాలెంలో ప్రకృతి వ్యవసాయ విధానాలతో సాగు చేస్తున్న క్షేత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట స్థితి, ఉత్పత్తి ఖర్చులు, ప్రకృతి పద్ధతుల వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రాన్ని సందర్శించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం రైతుల భవిష్యత్తును రక్షించగల మార్గం అన్నారు. ఇలాంటి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు మండలంలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది రైతులు ఈ పద్ధతులను అమలు చేయాలని ఆయన ప్రోత్సహించారు.కాకానివారిపాలెం గ్రామ రైతులు ఎమ్మెల్యే సందర్శనపై ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మండల వ్యవసాయ అధికారి పోట్ల నరసింహారావు, క్షేత్ర నిర్వాహకులు కోదాటి వరప్రసాదరావు, డాక్టర్ సరళ దేవి,టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య,వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, బొల్లినేని శ్రీనివాసరావు, మునుగోటి సత్యం, కోదాటి ప్రభాకర్, సీతయ్య, కందిమల్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన బండాగారాలు

విశాలాంధ్ర-రెంటచింతల: గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలవారోత్సవంలో భాగంగా గ్రంథాలయ అధికారి ఆర్.రాజ కిశోర్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాలపోటీలలోని విజేతలకు ఆయన మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, బిజెపి జిల్లా యువ మోర్చ నాయకులు ఇగుటూరి రాజశేఖర్ రెడ్డి తోకలిసి బహుమతులను అందజేశారు. గ్రంథాలయాలలో మన మహనీయుల చరిత్రలను చదివి ప్రేరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు గాదె లూర్దుమరెడ్డి, ఎంఎస్పీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గడిపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు పద్మలత, విద్యార్థులు, సిబ్బంది పి.కమల పాల్గొన్నారు

జీఎస్టీపై వీజే డిగ్రీ విద్యార్థుల అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : వీజే డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆత్మకూరు గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆరో రోజున పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జీఎస్టీ దాని అవసరం, దేశానికి కలిగే లాభాలు, ఆర్థిక అభివృద్ధిలో జీఎస్టీ పాత్ర వంటి అంశాలపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించిన ఆయన, 'ప్రకృతి తల్లితో సమానం, గాలి, నీరు, చెట్లు, వాతావరణం మనిషి జీవనానికి ఆధారం. ప్రతి పౌరుడు వీటిని కాపాడుకోవడం బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని రక్షిస్తేనే మనల్ని ప్రకృతి రక్షిస్తుందన్న సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్-సెక్రటరీ ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్ హాజరుకావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ శిఖ శంకర్, గోచిపాత సురేష్, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

విశాలాంధ్ర – దాచేపల్లి : ముత్యాలంపాడు ప్రధాన ప్రాథమిక పాఠశాల నుంచి ఇటీవల నలుగురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. వారిలో గుదిబండి శ్రీనివాసరెడ్డి, మొహమ్మద్ హసీనా, చెన్నుబోయిన భవానీ, లంకే అజయ్ కుమార్ ఉన్నారు. వీరంతా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పలు పాఠశాలలకు వెళ్ళారు. అయినప్పటికీ వీరంతా కలిసి రూ 15 వేలతో ఇనుప బీరువాను తీసుకొని బుధవారం ముత్యాలంపాడు వచ్చి పాఠశాలకు బహూకరించారు. దాంతో స్థానిక ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బదిలీపై వెళ్ళిన నలుగురు ఉపాధ్యాయులను అభినందిస్తూ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక వివాహ ఘటనలో...

వరుడు, తల్లిదండ్రుల అరెస్ట్



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మైనర్ బాలిక వివాహ ఘటనలో వరుడు, అతని తల్లిదండ్రులను అరెస్ట్ చేసినట్లు గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయ తెలిపారు. కేసు వివరాలను ఆమె గురువారం వెల్లడించారు. బాధితురాలి తండ్రి ఐదు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా, అప్పటి నుంచి బాధితురాలు, ఆమె తల్లి, మిగిలిన తోబుట్టువులతో కలిసి పెదకాకానిలోని ఆమె అమ్మమ్మ ఇంటిదగ్గర ఉంటుందన్నారు. ఈ క్రమంలో బాధితురాలు తండ్రి స్వగ్రామమైన వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామంలో తన తండ్రి తరపున వాటాగా వచ్చే ఆస్తిని ఇవ్వడానికి బాధితురాలికి 13 సంవత్సరాలు వయస్సు అని తెలిసి కూడా 26 సంవత్సరాల వయస్సు కలిగిన కొడుకుని వివాహం చేసుకోవాలని ఆమె మేనత్త, భర్త తరచుగా పెదకాకానిలోని బాధితురాలు, ఆమె తల్లిపై ఒత్తిడి తీసుకురాగా, బాధితురాలి తల్లి వివాహం జరిపించుటకు అంగీకరించిందన్నారు. 2025 మే 9న తేదీన తురకపాలెం గ్రామంలోని చర్చిలో బాధితురాలికి ఆమె మేనత్త కొడుకుతో బంధువుల సమక్షంలో చర్చి పాస్టర్ వివాహం జరిపించారన్నారు. వివాహానంతరం వారి బాధలు భరించలేక బాధితురాలు 2025 సెప్టెంబర్ 8న చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098కి సంప్రదించి జరిగిన విషయాలు చెప్పిందన్నారు. బాలిక ఇచ్చిన సమాచారం ప్రకారం తురకపాలెం సెక్రటరీ నక్కా నాగ బ్రహ్మం నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్ర దర్యాప్తు చేపట్టి, వరుడు కొరివి దానియేలు, అతని తల్లిదండ్రులు కొరివి శాంసన్, కొరివి నిర్మలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వివాహానికి కారణమైన మైనర్ బాలిక నాయనమ్మ, వివాహం జరిపించిన చర్చి పాస్టర్, సంఘ పెద్దలు, హాజరైన బంధువులపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఉత్తమ సేవ చేశారు

విశాలాంధ్ర - అవనిగడ్డ: మొంథా తుఫాను సన్నద్ధతలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన శ్రద్ధ అపూర్వమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ మండలం పులిగడ్డలోని ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో మొంథా తుఫాన్ పోరాట యోధులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానం, కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా తుఫాన్లు, వరదలు ఎదుర్కొంటున్న అవనిగడ్డ నియోజకవర్గంలో తాజా తుఫాన్ సమయంలో తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరూ అభినందనీయులు అన్నారు. గత ఏడాది వచ్చిన భారీ వరదలు, తాజా తుఫాను సమయాల్లో ప్రభుత్వ అధికారులు పునరావాస కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించటానికి ప్రధాన కారణం కూటమి ప్రభుత్వ తోడ్పాటు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముందుగా నిధులు కేటాయించి, అధికారులకు సంపూర్ణ సహకారం అందించటంతో అన్ని పునరావాస శిబిరాలలో అప్పుడు వరద బాధితులు, ఇప్పుడు తుఫాన్ బాధితులు ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. జిల్లాలో సమర్ధవంతుడైన కలెక్టర్ డీకే బాలాజీ ఉండటంతో, ఆయన తన యంత్రాంగాన్ని సమర్ధవంతంగా వినియోగించుకొని తుఫాన్ సహాయక చర్యల్లో ఎక్కడా ఇబ్బంది లేకుండా చేశారన్నారు. 1969లో వచ్చిన పెను తుఫానులో అవనిగడ్డలో జరిగిన నష్టాన్ని మండలి వెంకట కృష్ణారావు ఫోటోలు తీయించి, విజయవాడ పంపి పత్రికల్లో ప్రచురింపచేయటంతో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు దివిసీమకు వచ్చినట్లు తెలిపారు. 1977ఉప్పెన సమాచారం కూడా అతి కష్టం మీద పత్రికలకు అందించినట్లు తెలిపారు. అభివృద్ధి చెందిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన ప్రసార మాధ్యమాల ద్వారా ఇప్పుడు సమాచారం వేగంగా చేరుతోందన్నారు. మచిలీపట్నం ఆర్డిఓ కే.స్వాతి మాట్లాడుతూ ఉద్యోగులు చేసిన పనిని గుర్తించి సత్కరించే ఎమ్మెల్యే దగ్గర పనిచేయటం తమ అదృష్టం అన్నారు. మచిలీపట్నం డిఎస్పి రాజా మాట్లాడుతూ తుఫానులో ప్రభుత్వ యంత్రాంగం ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని శ్రద్ధగా పనిచేయడంతోనే మంచి పేరు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆర్డీఓ కే.స్వాతి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆకుల శివరామ ప్రసాద్, చల్లపల్లి మండల ప్రత్యేక అధికారి, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆర్.సీ.ఆనంద్ కుమార్, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ అయ్యా నాగరాజు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పలువురు ఎంఈఓలు, ఏఈఈలు, వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం అందరితో కలిసి ఎమ్మెల్యే కార్తీక వన భోజనం చేశారు.

విజయవాడ పోలీసులకు ట్రాఫిక్ బారికేడ్లను అందించిన మ్యాక్సీవిజన్

విశాలాంధ్ర-విజయవాడ: మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి (విజయవాడ) నగరంలో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా తయారు చేసిన ట్రాఫిక్ బారికేడ్లను విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీసులకు మ్యాక్సీవిజన్ ఆసుపత్రి బృందం అందజేసింది. ఈ బారికేడ్లు ఎక్కువ రద్దీ ఉన్న చోట్ల ట్రాఫిక్‌ను నియంత్రించడానికి, అలాగే రద్దీ సమయాల్లో రోడ్డు భద్రతను పెంచడానికి పోలీసులకు ఉపయోగపడతాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర భద్రత, క్రమశిక్షణ కోసం కష్టపడుతున్న పోలీసులకు తమ సహాయం అందించడానికి ఈ పని చేశామని చెప్పారు.

ఈ చొరవ ద్వారా, మ్యాక్సీవిజన్ ప్రజారోగ్యంపై తమ నిబద్ధతను మరోసారి నొక్కి చెప్పిందని, ప్రజలలో అవగాహన, అందుబాటు, నివారణ కంటి సంరక్షణ భాగస్వామ్యాల ద్వారా ప్రజా సంక్షేమానికి తాము సహకారం అందిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ ఎస్.ఆర్.వంశీధర్ గౌడ్, ట్రాఫిక్ సీఐ వై.రవి కుమార్ హాజరయ్యారు. మ్యాక్సీవిజన్ సహకారాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు.

శిశువుల దత్తతను అధికారికంగా నిర్వహించాలి : సీడీపీఓ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- పిల్లలు లేరని చెప్పి, మాకు పిల్లలను దత్తత ఇవ్వండని చెప్పి మోసం చేసే వారినుండి బిడ్డలను రక్షించుకోవాలని ,లేనిపక్షంలో అధికారకంగా దత్తత ఇవ్వాలని బంటుమిల్లి ,పెడన ,కృత్తివెన్ను మండలాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అన్నారు .శిశువుల దత్తత కార్యక్రమంపై గురువారం కోర్టు ఏరియా అంగన్వాడీ కేంద్రం పరిదిలోని మహిళలకు కేంద్రం నందు ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ అధ్యక్షతన అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పాల్గోన్న ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి మాట్లడుతూ పిల్లలను ఎలా దత్తత తీసుకోవాలి అనే విషయాలను విస్తరిస్తూ అందులో బాగంగా అనధికారకంగా దత్తత తీసుకోరాదన్నారు .అలా కాకుండా కొంతమంది స్వార్థపరులు అనధికారకంగా దత్తత తీసుకున్న పిల్లల్ని అవయవాలు తొలగించి బిక్షాటన కొరకు మరియు విదేశాలకు పిల్లలను విక్రయించడం చేస్తున్నారన్నారు .అదే ఆడ పిల్లలను ఐతే కొంతకాలం పెంచి తరువాత వారిని శారీరకంగా హింసించడం జరుగుతుందన్నారు .ఇటువంటివి జరగకుండా ఉండాలంటే చట్టప్రకారం పిల్లలను దత్తత తీసుకుంటే ప్రభ్యత్వం నుండి చట్టప్రకారం అన్ని హక్కులు పొందే అవకాశం ఉంటుందన్నారు .అలాగే పిల్లలను ఇంటిపనులకు ఉపయోగించడం, శరీరకంగా ,మానసికంగా వేదించడం వంటి అఘాయిత్యాలకు పాల్పడితే వారిపై జస్టిస్ జువనైల్ యాక్ట్ - 2015 ప్రకారం శిక్షార్హులని వివరించారు .ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ కె సిలోన్ కుమారి ,అంగన్వాడీ కార్యకర్తలు బి పి రాజమ్మ ,మహిళలు పాల్గోన్నారు ....

శ్రీసోమేశ్వరస్వామికి నవనీత అలంకారం



విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురంలోని శ్రీదుర్గాపార్వతీసమేత సోమేశ్వరస్వామికి నవనీత (వెన్న) అలంకారం చేశారు. గురువారం ఉదయం స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి వెన్నతో అలంకరించి, పుష్పాలతో పూజచేశారు. ఆలయ అర్చకులు భమిడిపాటి బాలసుబ్రహ్మణ్య శర్మ పూజిదికాలు నిర్వహించగా, భక్తులు పెద్దఎత్తున స్వామివారిని, అమ్మవారిని దర్శించు కుని పూజలు చేశారు.

జోనల్ హిందీ నాటక పోటీలలో విజయవాడ డివిజన్ ప్రథమ స్థానం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : జోనల్ హిందీ నాటక పోటీలలో విజయవాడ డివిజన్ ప్రదమ స్థానం లో నిలిచింది. ఈనెల 17-18 తేదీలలో సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన ప్రతిష్టాత్మక జోనల్ హిందీ నాటక పోటీలో విజయవాడ డివిజన్ మొదటి బహుమతిని పొందింది. డివిజన్‌లో హిందీ నాటకం.అఖండ్ పర్వ్ ప్రేక్షకులను,న్యాయనిర్ణేతలను ప్రశంసలతో పాటు ఆకర్షించింది. ఉత్తమ దర్శకత్వం,ఉత్తమ లైటింగ్,ఉత్తమ సౌండ్ ఎఫెక్ట్స్, ఉత్తమ కాస్ట్యూమ్స్, ఉత్తమ మేకప్, ఉత్తమ సంగీతం, ఉత్తమ స్టేజ్ డెకరేషన్,ఉత్తమ సహనటుడు,ఉత్తమ నటిగా ప్రత్యేక అవార్డుతో సహా తొమ్మిది వ్యక్తిగత అవార్డులను గెలుచుకుంది.సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ అవార్డులను అందజేశారు.విజయవాడ మెయిల్ ట్రైన్ మేనేజర్ ఎం. గోపాల్‌కృష్ణ దర్శకత్వం వహించిన ఈ నాటకంలో విజయవాడ డివిజన్‌లోని వివిధ విభాగాల సిబ్బంది అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. వారి అంకితభావం, జట్టుకృషి ఈ నిర్మాణానికి ప్రాణం పోసి, ప్రశంసలు అందుకుంటూ, అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పింది. ఈ విజయంతో అఖండ్ పర్వ్ ఇప్పుడు రాబోయే ఆల్ ఇండియా హిందీ డ్రామా పోటీలో దక్షిణ మధ్య రైల్వేకు ప్రాతినిధ్యం వహిస్తుంది, జాతీయ వేదికపై డివిజన్ ప్రతిభను ప్రదర్శిస్తుంది.ఈ సందర్భంగా డిఆర్ఎం మోహిత్ సోనాకియా, ఏడిఆర్ఎం(ఇన్ఫ్రా) పి.ఇ. ఎడ్విన్ డి. శ్రీనివాసరావు (ఆపరేషన్స్) అన్ని బ్రాంచ్ అధికారులు బృందం సాధించిన విజయానికి హృదయపూర్వక ప్రశంసలు తెలిపారు. సీనియర్ రాజ్‌భాష అధికారి హేమంత్ వాడేకర్,రాజ్‌భాష సిబ్బంది కూడా తమ మద్దతును అందించి, ఉత్పత్తి విజయవంతానికి దోహదపడ్డారు.ఈ విజయం సాంస్కృతిక గొప్పతనం ద్వారా హిందీని ప్రోత్సహించడంలో రైల్వే సోదరభావం అంతటా ఐక్యతను పెంపొందించడంలో డివిజన్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు.

ముగిసినకార్తీక మాస పూజలు

విశాలాంధ్ర, కూచిపూడి : గత నెల 22వ తారీకు నుంచి ప్రారంభమైన కార్తీక మాసం సందర్భంగా నిత్యం నిర్వహించే కార్తీక స్నానాలు, శివాభిషేకాలు,కార్తీక దీపాల సందడిఅమావాస్యగురువారంతోముగిశాయి. ఈ నెల రోజులు దేవాలయాలు భక్తులతో సందడిగా మారాయి. అమావాస్య సందర్భంగా కూచిపూడి శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులుశివునికిఆవు నెయ్యితో అభిషేకం చేశారు. అంతకు ముందుగా పంచదార తేనెతో అభిషేకం చేశారు. అలాగే భక్తులు ఉపవాస దీక్షలు సైతంముగించారు

వ్యవసాయ నిర్వహణపై చర్చ

విశాలాంధ్ర, కూచిపూడి : ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మొవ్వ భీమేశ్వరాలయం వద్ద గల వేదికపై బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు బుధవారం గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా "ఆర్గానిక్ ఫార్మింగ్ ు కన్వెన్షనల్ ఫార్మింగ్" అనే అంశంపై రైతులతో సమూహ చర్చనిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురురైతులు పాల్గొని రెండు విధానాల ప్రయోజనాలు, పరిమితులు, ఖర్చులు, దిగుబడి, నేల ఆరోగ్యం, పురుగు%-%రోగ నియంత్రణ, మార్కెట్ అవకాశాలు వంటి అంశాలపై చర్చించారు. ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా నేల సారాన్నిపెంచుకోవచ్చునని రసాయనాల వినియోగం తగ్గుతుంది, ఆరోగ్యకరమైన దిగుబడి లభిస్తుందని కొంతమందిరైతులుపేర్కొనగా ఇంతకుముందు నుంచి అనుసరిస్తున్నకన్వెన్షనల్ వ్యవసాయ విధానమే అధిక దిగుబడులను అందిస్తుందని మరికొందరు రైతులు తమ అభిప్రాయాలను సమావేశంలో వెల్లడి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు దీప్తి, దుర్గ, జాస్మిన్ కృపారాణి, జస్వంత్ వల్లిలుపాల్గొన్నారు.

శ్రీ దర్భేశ్వర స్వామి దేవస్థానంలో 10,000 మందికి అన్న ప్రసాద వితరణ

- దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త రాంపిళ్ళజయప్రకాష్

కార్తీకమాసం సందర్భంగా శ్రీ ధర్భేశ్వరస్వామి వారిని

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కార్తీక మాసం ముగింపు సందర్భంగా శ్రీ దర్భేశ్వర స్వామి వారి దేవస్థానంలో 10 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త రాంపిళ్ళ జయప్రకాష్ చెప్పారు. గురువారం కొత్తపేట సైకం వారివీధిలో ఉన్న శ్రీదర్భేశ్వరస్వామి దేవస్థానం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని రాంపిళ్ళ జయప్రకాష్ లాంచనంగా ప్రారంభించారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయాన్నే 20 మంది వేద పండితులతో వేద ఆశీర్వచన కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీకమాసం ముగింపు రోజున వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నట్లు చెప్పారు. నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని తరించారని చెప్పారు. కార్తీక మాసంలో నిత్యం పెద్ద సంఖ్యలో దేవస్థానానికి విచ్చేసే భక్తులను దృష్టిలో పెట్టుకొని భక్తులకు దేవస్థానంలో అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినందుకు పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. అలాగే శుక్రవారం ఉదయం 6:30 గంటలకు దేవస్థానం వద్ద 2000 మంది పేదలకు అన్నదానం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, తమ్మిన హనుమ, ప్రముఖ వ్యాపారవేత్తలు తమ్మిన యజ్ఞేశ్వర రావు (మారుతి), తమ్మిన అవినాష్ , స్వామి వారి భక్తురాలు తమ్మిన సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర, కూచిపూడి : ఈనెల 14వతారీకు నుంచి వారం రోజులపాటు నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వారం రోజులు పాటుపలుఅంశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం నిర్వహించారు. ఆ గ్రంథాలయ పాలకురాలు తూములూరి కృష్ణకుమారి ఆధ్వర్యంలో కార్యక్రమంలో సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు,ఎంపీపీ కొండేటి ఇందిర, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ వేమూరి పరిశుద్ధ రాజు, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నిమ్మగడ్డ ఉమా శ్రీ,, ఆర్ ఐ ఏ.విజయదుర్గ, బార్లపూడి నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు తదితరులుపాల్గొనివిజేతలైన విద్యార్థిని,విద్యార్థులకు, అంగన్వాడి చిన్నారులకు బహుమతి ప్రధానం నిర్వహించారు.

గ్రంథాలయం వారోత్సవ ముగింపు సభలు

విశాలాంధ్ర -కంచికచర్ల : శాఖా గ్రంథాలయం కంచికచర్ల గ్రేడ్ 3 నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ సభ ఏడవ రోజు ముగించడమైనది. పుస్తక పఠనం, బాల సాహిత్యం , ప్రముఖ వ్యక్తులు జీవిత చరిత్రలు చదివి గొప్ప వ్యక్తులుగా ఎదగాలని కోరారు.ఎమ్ ఈ ఓ 1 గురునాధం,ఎమ్ఈఓ-2 బాలాజీ'నన్నపనేని నరసింహారావు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదవాలని, మానసిక ఉల్లాసం కొరకు , మరియు ప్రధాన మానసిక వికాసం కోసం లైబ్రరిని సక్రమంగా వినియోగించు కోవాలని విద్యార్థులను కోరారు. వారం రోజులుగా జరుగుతున్న వివిధ కార్యక్రమాల్లో విజేతలకు బహుమ తులు ప్మరియు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రిన్సిపల్ హఫీజుల్లా అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు , ఉపాధ్యాయులు , పాఠకులు , కవి నీలం సర్వేశ్వరరావు , క్రాఫ్ట్ టీచర్ కనకారావు, తెలుగు మాస్టర్ ఎస్కే ఇస్మాయిల్, బి డి సీ నిర్వాహకులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి వి. అమరేశ్వరి ఆధ్వర్యంలో జరిగినది.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-గంపలగూడెం : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అందులో విజ్ఞానం దాగుందని విద్యార్థులు నిత్యం గ్రంథాలయానికి వెళ్లి విజ్ఞానాన్నిపెంపొందించుకోవాలని విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఉమ్మ. శేషి రెడ్డి అన్నారు మండలంలోని పెనుగొలను శాఖ గ్రంథాలయం నందు గ్రంథాయవారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులకు తెలియజేశారు. సర్పంచ్ సంగేపు.లలితమాట్లాడుతూగ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. వారోత్సవాల్లో వివిధ పోటీల్లో పాల్గొన్న 80 మంది విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. కృష్ణాపర్, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. యోహన్, షిరిడి సాయి సేవాసమితి అధ్యక్షులు నారాయణరావు, గ్రంథాలయ అధికారి టి .వెంకటేశ్వర్లు, పాఠశాల ల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,గ్రామస్తులు, విద్యార్థుని ,విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర పెదపారుపూడి : మండలంలోని యలమర్రు, పెదపారుపూడి గ్రంథాలయాలలో ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిచాయని ఆయా గ్రంథాలయాధికారులు ఎం వి ఎస్ లక్ష్మి, జె విజయలక్ష్మి లు ఒక ప్రకటనలో తెలిపారు. మండల తహసిల్దార్ శ్రీను నాయక్, ఎంపీడీవో విమాదేవి, ఎం ఈ ఓ సురేష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, యలమర్రు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కిషోర్, మోహన్ రెడ్డి, హెచ్ఎం లక్ష్మి, లు ముగింపు రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గత వారం రోజులుగా వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, వకృత్వం, భక్తి గీతాలు, ముగ్గుల పోటీలు,వివిధ ఆటల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పై వ్యక్తులు చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చప్పిడి సమీరా, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి కుమారి తదితరులు పాల్గొన్నారు.

డిజిఅరివు కార్యక్రమాన్ని ప్రారంభించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యూఎన్ జీసీఎన్ఐ) భాగస్వామ్యంతో, తమిళనాడులో డిజిటల్, సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం విద్యను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న విద్యా కార్యక్రమం 'డిజిఅరివు - మెంటల్ స్టూడెంట్స్ త్రూ టెక్'ను ప్రారంభించింది. ఈ చొరవ ద్వారా, సామ్‌సంగ్ తమిళనాడులోని కాంచీపురం, రాణిపేట జిల్లాల్లోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేస్తుంది. స్టెమ్, డిజిటల్ అభ్యాసాన్ని ప్రారంభిస్తుంది. ఉపాధ్యాయులకు శిక్షణనిస్తూ, సమగ్ర విద్యార్థుల అభివృద్ధికి మద్దతు ఇస్తుంది. దీని ద్వారా 3,000 మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. కొత్తూరుపురంలోని అన్నా సెంటెనరీ లైబ్రరీలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తమిళనాడు ప్రభుత్వ పాఠశాల విద్య మంత్రి డాక్టర్ అన్బిల్ మహేష్ పొయ్యమొళి, కాంచీపురం, రాణిపేట జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.

పోషకాలు తగ్గకుండా వీగన్ డైట్‌కు మారడం ఎలా?

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ: వీగన్‌గా మారడమంటే కేవలం జంతు ఉత్పత్తులను వదిలేయడం మాత్రమే కాదు. వైవిధ్యభరితమైన మొక్కల ఆధారిత ఆహారంతో ప్లేట్‌ను నింపుకోవడం. న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్‌కేర్‌లో రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దార్, వీగన్‌గా మారాలనుకునే వారి కోసం కొన్ని చిట్కాలను సూచించారు. మీ ప్లేట్‌లో సగం రంగురంగుల పండ్లు, విభిన్న రకాల కూరగాయలతో నింపాలి. పావు వంతు పప్పుధాన్యాలు వంటి ఆరోగ్యకరమైన ప్రోటీన్లతో నింపాలి. మిగిలిన పావు వంతు బ్రౌన్ రైస్, గోధుమలు, చిరుధాన్యాలు వంటి ముడి ధాన్యాలతో నింపాలి. వీటికి తోడు గింజలు, ముఖ్యంగా కాలిఫోర్నియా బాదం వంటి ఆరోగ్యకరమైన కొవ్వులను జోడించుకుంటే మీ డైట్ సమతుల్యంగా, ఆరోగ్యకరంగా మారుతుంది. బాదంలో ప్రోటీన్, పీచుపదార్థం పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫైబర్, పొటాషియం వంటి 15 రకాల అవసరమైన పోషకాలు ఇందులో లభిస్తాయి. రోజును గుప్పెడు కాలిఫోర్నియా బాదంతో ప్రారంభించడం ఆరోగ్యానికి మంచిదని ఆమె సూచిస్తున్నారు.

ట్రైసైకిల్, తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర,ఉయ్యూరు : రోటరీక్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుడు, చిరువ్యాపారులకు రూ. 65 వేలు విలువచేసే ట్రైసైకిల్, తోపుడు బండ్లు గురువారం అందజేశారు. రోటరీ నేత్ర వైద్యశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రవాస భారతీయురాలు వి.శారద ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగునికి ట్రైసైకిల్, ముగ్గురు చిరువ్యాపారులకు మూడు తోపుడు బండ్లు పంపిణీచేశారు. రోటరీక మ్యూనిటీ సర్వీస్ ట్రస్టు సెక్రటరీ వసంతరావు, రోటరీక్లబ్ అధ్యక్షు డు సీహెచ్ నాగ సుబ్రమణ్యం, పున్నారావు, సంపత్కుమార్, అనీస్, వెంకటేశ్వరరావు అమీర్ మీర్జా, రోటరీ వైద్యశాల మేనేజర్ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించాలి

విశాలాంధ్ర, విస్సన్నపేట : గ్రంథాలయాల ప్రాముఖ్యతను భావితరాలకు వివరించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. విస్సన్నపేట గ్రంథాలయంలో గత వారంరోజులుగా నిర్వహిస్తున్న వారోత్సవాల ముగింపు గురువారం నిర్వహించగా, ఈ సమావేశంలో పలువురు పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాధికారిణి ఆర్.సత్య ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గత వారంరోజులుగా నిర్వహించిన విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయకమిటీ సభ్యుడు షాహిద్, ఉపాధ్యాయులు జమలయ్య, లలిత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్య పరిష్కారం చేయాలని తాహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. తాహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ సాంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నాయక్, సిఐటీయు మండల కన్వీనర్ పేరు బోయిన వెంకటేశ్వర్లు వీఆర్ఏల కమిటీ సభ్యులు టి. ఆనంద్ కుమార్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా వీఆర్ఏల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, ఎన్నోసార్లు మంత్రులు, అధికారుల చుట్టూ తిరిగి వినతి పత్రాలు అందజేసిన సమస్యను పరిష్కరించుటకు కృషి చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాన్ని చేపట్టాలని వి.ఆర్ ఏల రాష్ట్ర కమిటీ నిర్ణయించడం జరిగిందన్నారు.

వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని,వీఆర్ఏలకు వీఆర్వో గా ప్రమోషన్లుఇవ్వాలని, అటెండర్ నైట్ వాచ్మెన్ పోస్టులను వీఆర్ఏల చేత 70 శాతం భర్తీ చేయాలని తదితర వీఆర్ ఏ కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించటంలో విఫలమందన్నారు. కార్యక్రమంలో కె. సురేష్. పి.నాగేశ్వరావు.యన్ నాగ శివ.డి.అంజి. షేక్ సైదులు.సి.హెచ్ సువార్త కె. అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణం నిడుబ్రోలు 14వ వార్డుకు చెందిన పులిపాటి నాగయ్య(70) బుధవారం రాత్రి ఇంటిలో విద్యుత్ లైట్లు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పొన్నూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్తు సమస్యలపై త్వరితగతిన పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర బ్యూరో - పల్నాడు జిల్లా: విద్యుత్తు సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపేలా దృష్టి సారించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి జిల్లా విద్యుత్తు శాఖ అధికారులకు ఆదేశించారు. నరసరావుపేట పట్టణ పరిధిలోని జొన్నలగడ్డ విద్యుత్తు జిల్లా కార్యాలయం లో పల్నాడు జిల్లా సూపరిండెంటింగ్ ఇంజినీర్ డా.ప్రత్తిపాటి విజయకుమార్ అధ్యక్షతన గురువారం పల్నాడు సర్కిల్ సమీక్షనమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరంగా విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలని, 33 కేవీ, 11 కేవీ, ఎల్ టీ లైన్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా

చూడాలన్నారు.విద్యుత్తు బకాయిలు వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం విద్యుత్ శాఖ పనితీరుపై చేపట్టిన సర్వేలో సంతృప్తి స్థాయిలో స్పందన వచ్చిందని దానిని నూరు శాతం వచ్చేలా చూడాలని కోరారు. ఆపరేషన్స్, మెయింటెనెన్స్‌లో సిబ్బంది పనితీరుపై స్పష్టత ఉండాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం పై వినియోగ దారులకు మెరుగైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎస్సి, ఎస్టీ గృహాలకు ఉచితంగా సోలార్ ప్యానెల్ లను అమర్చే అంశంపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా కుసుమ్ పథకంపై విస్తృత ప్రచారం చేయట్టాలని కోరారు. ఈ పథకం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు వినియోగించుకొనేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు, ఎ.మురళికృష్ణ యాదవ్, టి.వి.ఎస్.ఎన్. మూర్తి, వెంకటేశ్వర్లు, పలనాడు సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ కల్పన

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ కల్పన చేస్తున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రంలో ఈనెల 30వ తేదీ వరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించినటులు పేర్కొన్నారు. పిడుగురాళ్ల పట్టణ, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు పదో తరగతి పై చదువులు ఉన్న 16 - 40 ఏళ్లలోపు వాళ్ళు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పి శ్రీకాంత్ 94921581 53, ట్రైనర్ షేక్ నాగూర్ మస్తాన్ 9347985502 లను సంప్రదించాలన్నారు. మూడు నెలల శిక్షణలో ఫీల్డ్ టెక్నీషియన్ అండ్ కంప్యూటర్, ఎమ్మెస్ ఆఫీస్ కోర్సులపై శిక్షణ ఇస్తారని ఔత్సాహికులు ఆధార్, విద్యార్హతల మార్క్స్ మెమో, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రతినిధులు తెలిపారు.

23న వడ్డేశ్వరంలో కాపు వన సమారాధన

విశాలాంధ్ర-తాడేపల్లి : కాపు వారి కార్తీక మాస వన సమారాధన మహోత్సవం ఈ నెల 23వ తేదీన మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరంలోని బాంబుల నాయుడు తోటలో నిర్వహిస్తున్నట్లు కాపు జేఏసీ నాయకులు జొన్న రాజేష్ తెలిపారు. గురువారం సాయంత్రం తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులు మాట్లాడుతూ 23వ తేదీన జరిగే కాపు వారి కార్తీక మాస వన సమారాధన మహోత్సవానికి కాపు కుటుంబ సభ్యులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. కార్తీక వన సమారాధనలో పిల్లలకు ఆటల పోటీలు మహిళలకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ తిరుమలశెట్టి మురళీకృష్ణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, కాపు రక్షణ వేదిక నాయకులు చందు భవన్నారాయణ, జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి రాము, కాపు చైతన్య రథం నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం అట్టహాసంగా ముగిశాయి. గుంటూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లోని శాఖ గ్రంథాలయాల్లో ఈ ఉత్సవాల సందర్భంగా ప్రముఖుల ప్రసంగాలతో పాటు విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. చివరి రోజు పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

ఏటుకూరు గ్రంథాలయంలో: ఏటుకూరు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ఆఖరి రోజున అట్టహాసంగా ముగిశాయని గ్రంథపాలకులు టి.గిరిధర్ కుమార్ తెలిపారు. ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ లక్ష్మిదుర్గా, ప్రధానోపాధ్యాయురాలు వాణీ హాజరయ్యారు. అభివృద్ధి కమిటీ సభ్యులు వాసు చేతులమీదుగా పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానము చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 80 మంది విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

మంగళగిరిలో: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం మంగళగిరి శాఖ గ్రంథాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళగిరి-1 ఎంఈఓ ఎన్.ఉష కుమారి హాజరయ్యారు. అనంతరం జరిగిన సభకు గ్రంథాలయ అధికారి ఎన్.ఆరోగ్యం అధ్యక్షత వహించారు. వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ సిహెచ్ జార్జి, ఎస్ఎల్ఎం చైతన్య, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, టీచర్లు, గ్రంథాలయ సిబ్బంది పి.కృష్ణ, కె.సుబ్బారావు, ఎస్కే గఫూర్, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరు: శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మేడికొండూరు సర్పంచ్ పోల నాగమణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కె.జయప్రద ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారిని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములలో భాగంగా గురువారం ప్రత్తిపాడు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవముల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా జి.శివరామ్ ప్రసాద్, కాకాని సురేష్, దబ్బురి వెంకటేశ్వర్లు, చిన్నం శ్రీకాంత్, గురజాపోలు శ్రీనివాసరావు, కాసు పెంటరెడ్డి, ఆర్.అదేశ్వరరావు, రిటైర్డ్ గ్రంథాలయ ఉద్యోగులు ఎం.సుభాని, గురవయ్య, అక్షయ్ విద్యాలయం టీచర్ దీన హాజరయ్యారు. విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించి పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని బి.అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

పెదనందిపాడులో: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయ పఠనం వలన మానసిక ఉల్లాసం కలిగి, మేధాశక్తి పెరుగుతుందని, ప్రపంచ జ్ఞానం పొందవచ్చు అని పెదనందిపాడు శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మద్దన రాఘవయ్య తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పెదనందిపాడు శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా గ్రామ పెద్ద, పూర్వ ఫిజికల్ డైరెక్టర్ రావి శివరామ కృష్ణయ్య, అశోక హైస్కూల్ డైరెక్టర్ పోపూరు లక్ష్మీనారాయణ హాజరై ప్రసంగించారు. గత వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకురాలు డి.శివ నాగేశ్వరావు, బీడీఎస్ఎన్ వెంకటేశ్వర్లు, పుష్పావతి, కె.మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో: ఏడు రోజుల పాటు ఘనంగా జరిగిన గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో విజయవంతంగా ముగిశాయి. వారం రోజులు పాటు ఆయా విభాగాలకు సంబంధించి నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. చివరిగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొండవీటి రచయితల సంఘం అధ్యక్షులు, మండలంలోని వేములూరిపాడు గ్రామానికి చెందిన సయ్యద్ మహమ్మద్ రఫీ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఐవీ దుర్గారెడ్డి ఆధ్వర్యంలో మహమ్మద్ రఫీని, ఫ్రాన్సిస్ మాస్టర్లను తదితర గౌరవ అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లి : తాడేపల్లిలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడేపల్లి ఎంఈఓ డి.నాగేశ్వరరావు, మాచవరం ఎంఈఓ నరేంద్ర, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు, ఉన్నత పాఠశాల డి.సునీత, రవీంద్ర భారతి పాఠశాల కరస్పాండెంట్ ఖమర్ హుస్సేన్, శ్రీ భగవాన్ పాఠశాల శ్రీనివాసరావు, జయ శారద, గ్రంథాలయ అధికారి షేక్ నాగూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవిష్యత్ కార్యాచరణ

విశాలాంధ్ర-యడ్లపాడు: లూథరన్ ఉన్నత పాఠశాల మనుగడ, జరుగుతున్న పరిణామాలపై గురువారం పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ సమావేశాన్ని పాఠశా లలో ఏర్పాటు చేశారు. పాఠశాల దాతల వారసులు, అభివృద్ధి కమిటీ, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు ముత్తవరపు రామారావు సభ అధ్యక్షత వహించి 1952లో నిర్మించిన పాఠశాలను నిర్వహణ భారం వలన 1956లో ఏ ఈ ఎల్ సి కు నిర్వహణ బాధ్యతను మాత్రమే లిఖితపూర్వకంగా నాటి పెద్దలు ఇచ్చారని తెలిపారు. అయితే గత 20 ఏళ్లుగా దీని నిర్వహణ బాధ్యతలను పూర్తిగా విస్మరించిందని వివరించారు. ఏ ఈ ఎల్ సి కు పాఠశాల అభివృద్ధి పై శ్రద్ధ లేకపోవటం బాధా కరమన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాలను అభివృద్ధి చేసేందుకే కమిటీ ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దాతలు, ప్రభుత్వం నుండి విరాళాలను సేకరించి పాఠశాలను అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. 2011లో ఏ ఈ ఎల్ సి కు అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి పాఠశాలలోని ప్రధాన సమస్యలైన భవనం శిథిలావస్థ, ప్రహరీ లేదని, ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తదితర విషయాలు తెలియచేసినా నేటికీ వాటిపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. పైగా అభివృద్ధి కమిటీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నో వయ ప్రయాసలు కోర్చి విద్యాసంస్థ ఆస్తుల్ని లక్షలు ఖర్చుపెట్టి తిరిగి రాబట్టుకున్న పరిస్థితిని వివరించారు. ఇటీవల ఆర్జెడి పాఠశాలను సందర్శించి ఇక్కడ ఉపాధ్యాయులను వేరొక పాఠశాలకు సర్దుబాటు చేస్తూ రిలీవింగ్ ఆర్డర్లను సైతం ఇచ్చారని గుర్తు చేసారు.ఈ స్థితి లో పాఠశాలను ప్రభుత్వానికి అప్పగించి ఐటిఐ, లేదా ఉన్నత విద్య, నైపుణ్యాల శిక్షణ వంటి విద్యా కేంద్రంగా మార్పు చేసేందుకు అభివృద్ధి కమిటీ కృషి చేస్తుందన్నారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్కు సైతం లిఖితపూర్వకంగా కమిటీ సభ్యులు రాసి ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు లూథరన్ హై స్కూల్ సమస్యపై చొరవచూపి విద్యా కేంద్రంగా మార్పు చేయాలని వేదికపై నుంచి కోరారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నూతలపాటి కాళిదాసు, పాఠశాల పూర్వ విద్యార్థి, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎడ్ల సునీల్, చల్లా యజ్ఞేశ్వర రెడ్డి, డాక్టర్ పోపూరి రమేష్, దాసరి వరహాలు, బెజ్జం రాజశేఖర్, పోపూరి వెంకయ్య, కారు చోల రోశయ్య, డి సూర్య ప్రకాష్ రావు, ప్రసంగించారు. వేదికపై నూతలపాటి కాళిదాసు, ముత్తవరపు రామారావు తదితరులు వున్నారు.